# నిజం చెప్తుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 10-95-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:176 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నూతన ఉప రాష్ట్రపతి ఎవరు?

దేశ తదుపరి ఉప రాష్ట్రపతిని ఎన్నుకునేందుకు పోలింగ్ ప్రక్రియ ఈ ఉదయం ప్రారంభమైంది. జగదీప్ ధనఖడ్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఈ పదవి కోసం అధికార ఎన్డీయే కూటమి, విపక్షాల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొంది. ఎన్డీయే కూటమి తరఫున సీపీ రాధాకృష్ణన్ బరిలో నిలవగా, విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి..






### గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో
# అవకతవకలు

- కోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి చెప్పే సమాధానం ఏమిటి?
- తెలంగాణ యువతకు రేవంత్ క్షమాపణ చెప్పు..
- గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు తీర్పు.. ప్రభుత్వానికి చెంపపెట్టు
- బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలోఅవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటి? అని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదని ఆరోపించారు.

### జీఎస్టీపై ప్రజల్లో
# అవగాహన కల్పించాలి

- ఎన్డీయే కూటమి ఎంపీలతో మోదీ సమావేశం
- ఎన్డీఏ ఎంపీలు స్వదేశీ మేళాలను నిర్వహించాలన్న ప్రధాని మోదీ
- ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలన్న మోదీ
- ఎంపీలను ఉద్దేశించి ప్రధాని మోదీ కీలక సూచనలు
- మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ఎంపీలు స్వదేశీ మేళాలను నిర్వహించాలి
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం) ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న ఎన్డీఏ మిత్రపక్షాల ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలను ఉద్దేశించి ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారు. మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ఎంపీలు స్వదేశీ మేళాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారతదేశం సవాళ్లను అధిగమించి ఎదిగేందుకు దేశం స్వయం సమృద్ధిని సాధించడం కీలకమని అన్నారు. భారత్ పై అమెరికా సుంకాల మోత మోగిస్తున్న వేళ ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.అమెరికా వంటి దేశాలు సుంకాలు విధించడం వంటి నిర్ణయాలు తీసుకుంటున్నా, మనం వెనక్కి తగ్గకూడదు. ఇలాంటి సందర్భాల్లో 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి," అని వ్యాఖ్యానించారు.భారత్‌ను ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి) మార్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఎన్డీయేకు చెందిన పార్లమెంట్ సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో 'స్వదేశీ మేళాలు' నిర్వహించాలని ఆయన సూచించారు.స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనకు మేళాలు నిర్వహించండి: పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా స్వదేశీ మేళాలు నిర్వహించాలన్నారు. ఇందులో స్థానికంగా తయారయ్యే వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని ఎంపీలను ఆదేశించారు.



### కొన్ని బ్రిక్స్ దేశాలతో భారత్‌కు అధిక వాణిజ్య
# లోటుంది

- బ్రిక్స్ వర్చువల్ సదస్సులో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగం
- ప్రపంచ వాణిజ్యంలో పారదర్శకత, న్యాయమైన విధానాలు అవసరమని ఉద్ఘాటన
- ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలు తక్షణ అవసరమన్న జైశంకర్

**న్యూఢీల్లీ,సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఈ సవాళ్లను పరిష్కరించడంలో అంతర్జాతీయ వ్యవస్థలు విఫలమవుతున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. బ్రిక్స్ దేశాల నాయకుల వర్చువల్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచ వాణిజ్యంలో న్యాయమైన, పారదర్శక విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) వంటి బహుళపాక్షిక వేదికల్లో సంస్కరణలు తక్షణావసరమని స్పష్టం చేశారు.

### మిషన్ భగీరథ గ్రౌండ్ సంపులో ఆక్సిజన్ అందక
# ముగ్గురు మృతి

- ఒకరి పరిస్థితి విషమం.. భద్రాచలం తరలింపు
- 1) మృతుడు కాక మహేష్ (34) భార్య పిల్లలు
- 2) మృతుడు కాక మహేష్ 34. భార్య పిల్లలు

10లో

**చర్ల సెప్టెంబర్ 9 (నిజం చెప్తుతాం)**

మండల పరిధిలోని గుంజుపల్లి గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ సంపు స్లాబ్ పనుల క్రమంలో ఆక్సిజన్ అందక ముగ్గురు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం. ఆంధ్ర కాకినాడకు చెందిన అనసూయ అప్పలరాజు ఆంధ్ర తణుకు చెందిన తాడిగడప ఇస్సాకు తాపీ మేస్త్రి లుగా పనిచేస్తున్నారు వీరికి కూలి పనులకు వెళ్లిన లింగాపురం పాడు గ్రామానికి చెందిన నీలం తులసీరామ్ 36. ముగ్గురు కలిసి మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ సంపు బావిలోకి వెళ్లి స్లాబ్ పని చేసేందుకు దిగారు...




### విజయ్ బీజేపీని ఒక
# శత్రువులా చూస్తున్నాడు

- విజయ్ పార్టీతో పొత్తుపై అన్నామలై కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్తులోనూ ఆ అవకాశం లేదని స్పష్టీకరణ
- బీజేపీని విజయ్ ఒక సైద్ధాంతిక శత్రువుగా చూస్తున్నారని వెల్లడి



**,సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

తమిళ సూపర్‌స్టార్ విజయ్ రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం'తో పొత్తు పెట్టుకునే అవకాశం ఉందంటూ వస్తున్న ఊహాగానాలకు బీజేపీ సీనియర్ నేత కె. అన్నామలై సోమవారం తెరదించారు. విజయ్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తమిళనాడులో బీజేపీని విజయ్ ఎప్పుడూ ఒక ప్రత్యర్థిగానే చూస్తారని, అందుకే భవిష్యత్తులోనూ ఈ రెండు పార్టీలు కలిసే అవకాశం లేదని ఆయన తేల్చిచెప్పారు.

### తిప్పిరి తిరుపతికి మావోయిస్టు
# పార్టీ పగ్గాలు

## మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

- ఇటీవల మరణించిన బసవరాజు స్థానంలో నియామకం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన దేవ్‌జీ
- తల మీద రూ. కోటి రివార్డు ప్రకటించిన పోలీసులు
- 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన దంతెవాడ దాడిలో కీలకపాత్ర
- తెలుగు రాష్ట్రాల్లో భద్రతా బలగాలు అప్రమత్తం



**సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ కేంద్ర కమిటీ నూతన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన సీనియర్ నేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ నియమితులయ్యారు. ఇటీవల ఆ పదవిలో ఉన్న నంబాల కేశవరావు (బసవరాజు) మరణించడంతో, ఆయన స్థానాన్ని దేవ్‌జీతో భర్తీ చేశారు. ఈ నియామకంతో మావోయిస్టు పార్టీ అత్యున్నత నాయకత్వ పగ్గాలు మరోసారి తెలుగు వ్యక్తి చేతికి వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసి అయిన తిప్పిరి తిరుపతి, 1983లో మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు. సాధారణ దళ సభ్యుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి చేరుకున్నారు.

# నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా

- తీవ్ర నిరసనల మధ్య నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా
- సోషల్ మీడియాపై నిషేధంతో మొదలైన ఆందోళనలు
- హింసాత్మక ఘటనల్లో 19 మంది మృతి, 400 మందికి గాయాలు

**సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**



హిమాలయ దేశం నేపాల్‌లో యువతరం ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధంతో మొదలైన నిరసనలు.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. రెండు రోజులుగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోగా, 400 మందికి పైగా గాయపడ్డారు.

### ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌కు దూరంగా
# మూడు పార్టీలు

- ఎన్డీఏ, ఇండియా కూటములకు సమదూరం అంటున్న పార్టీలు



**సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూడు ప్రాంతీయ పార్టీలు ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. తెలంగాణకు చెందిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ (బీజేడీ), పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) ఓటింగ్‌లో పాల్గొనకూడదని ప్రకటించాయి. ఈ మూడు పార్టీలు ఏ కూటమికీ మద్దతు ఇవ్వకుండా తటస్థంగా నిలవనున్నాయి.

### కమ్మ కార్పోరేషన్ కు 15 మంది డైరెక్టర్ల
# నియామకం

- ఏపీ రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ కు 16 మంది డైరెక్టర్ల నియామకం
- వెనకబడిన తరగతుల సహకార సంఘానికి 5గురు నియామకం
- 4 కార్పొరేషన్లకు 51 మంది డైరెక్టర్లను నియమించిన ఏపీ సర్కారు

**అమరావతి,సెప్టెంబర్09,(నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి నేతల పదవుల పందేరం కొనసాగుతోంది. ఇటీవల 11 కార్పొరేషన్లకు సంబంధించి 120 మంది డైరెక్టర్లను, వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించిన ప్రభుత్వం, తాజాగా మరో నాలుగు కార్పొరేషన్లకు 51 మంది డైరెక్టర్లను నియమించింది.ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్‌కు 16 మంది, వెనకబడిన తరగతుల సహకార సంఘానికి ఐదుగురు, కమ్మ కార్పొరేషన్‌కు 15 మంది, రాష్ట్ర నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రమునకు ఉత్తమ అవార్డు 2025

**- ఉత్తమ స్కిల్ ట్రైనింగ్ 2025 అవార్డు గ్రహీత రామవత్ శ్రీను**
**- తెలంగాణా మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎ టి ఓ రామావత్ శ్రీను**
**-డిండి పారిశ్రామిక శిక్షణ కేంద్రామునకు అవార్డు రావడము గర్వకారణం - వీరపల్లి రాధాకృష్ణ ఐ. టి ఐ ప్రిన్సిపాల్**



డిండి సెప్టెంబర్ 09, నిజంచెపుతాం:డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ యందు సహాయ శిక్షణ అధికారి (ఎ టి ఓ)గా విధులు నిర్వహిస్తున్న లిశ్రీ రామవత్ శ్రీను 2025 సంవత్సరానికి గాను పారిశ్రమిక శిక్షణ సంస్థ స్కిల్ ట్రైనింగ్ అవార్డు"ను అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని కార్మిక ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీస్ శాఖ గౌరవ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారు ప్రదానం చేశారు.ఈ అవార్డు రామవత్ శ్రీను అభివృద్ధి, శిక్షణా ప్రమాణాల మెరుగుదల మరియు విద్యార్థుల శిక్షణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా లభించింది. ఈ గౌరవం ద్వారా ప్రభుత్వ డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రమునకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా, ప్రభుత్వ ఐటీఐ డిండి ప్రిన్సిపాల్ వీరపల్లిరాధాకృష్ణ, కళాశాల తోటి సిబ్బంది రామవత్ శ్రీను గారిని అభినందించారు మరియు ఈ పురస్కారం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు.

## సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలి..(బికేఎంయు)



డిండి సెప్టెంబర్ 9, నిజంచెపుతాం: వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కూలీలకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని కేంద్రం అమలు చేయాలని సిపిఐ మండల సహయ కార్యదర్శి బొల్లె శైలేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి హుస్సేన్ అన్నారు. సిపిఐ మండల సహయ కార్యదర్శి బొల్లె శైలేష్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల తహాశీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2 లక్షల కోట్ల 700 వేల కోట్లు కేటాయించి,సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి ప్రతి ఒక్కరికి కూలి 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని,పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఎస్సీ.ఎస్టీ.బీసీ, బడుగు బలహీన వర్గాల మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12000 ఇవ్వాలని అన్నారు.సామాజిక పెన్షన్లను 4 వేలకు పెంచి, వికలాంగుల పెన్షన్ లు 6000కు పెంచి అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేసి ప్రభుత్వ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు..

**- సాగుకు సరిపడా యూరియా దొరకక ఆందోళనచెందుతున్నారు.,**
**- సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్న రైతులు.,**



డిండి సెప్టెంబర్ 9, నిజంచెపుతాం:రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరిపడా యూరియా దొరకక ఆందోళన చెందుతున్నారు. మంగళవారం డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద తెల్లవారుజాము నుంచి రైతులు బారులు తీరారు. యూరియా సాకాలంలో అందకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలలో రైతులకు సరిపడా యూరియా దొరకకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు ఎక్కువగా ప్రైవేటు దుకాణదారులను ఆశ్రయిస్తున్నారు ఇదే అదును చేసుకొని అక్కడక్కడ ప్రైవేట్ దుక్కన దారులు కూడా ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ సమయంలో పంటలకు యూరియా వెయ్యకపోతే దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతులకు సరిపడ యూరియా అందడం లేదని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా యూరియా కోసం నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది యూరియా కోసం రైతులు వారి వ్యవసాయ పనులను కూడా వదిలి పెట్టుకొని వచ్చి తెల్లవారుజాము నుండి సహకార కార్యాలయం వద్ద లైన్ కడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## ఘనముగా శ్రీ కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



డిండి సెప్టెంబర్ 9 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, నేడు కాళోజి నారాయణ రావు జయంతి పురస్కరించుకొని కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు.ఆయన అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని కొనియాడరు. ఈ కార్యక్రమంలో మండల మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, శివాజీ, అజయ్, పొలం సురేష్, టెక్నీకల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## తేజశ్రీ గ్రామైక్య సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు దుకాణం

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం:**





తంగళ్లపల్లి, సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం)మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూరియా సరఫరా కేంద్రాలు ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తేజశ్రీ గ్రామైక్య సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ప్రారంభించుడం జరిగిందని తెలిపారు. ఎరువులు, పురుగుల మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు న్యాయమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు పురుగుల మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు పురుగుల మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రైతులకు ఎరువుల పంపిణీని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, డిఆర్డిఓ శేషాద్రి ప్రశాంత్, లింగాల భూపతి, బైరినేని రాము, మోర లక్ష్మీరాజ్యం, మునిగల రాజు, చుక్క శేఖర్, ఎగుర్ల ప్రశాంత్, చోటు, చెన్నమనేని ప్రశాంత్, భరత్ మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**
**- రాజీ మార్గమే రాజ మార్గం**
**- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి**
**- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము**
**- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు,రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు**
**- ఈ నెల 13వ తేదీన జరుగు "జాతీయ మెగా లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి ఎస్పీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 09 (నిజం చెపుతాం)వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్-13వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజీ నారాణరావు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 09 (నిజం చెపుతాం)బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు 111 వ జయంతి వేడుకలను నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే కాళోజీ నారాణరావుకు నిజమైన నివాళులు అని చెప్పారు. నిజాం నవాబు నిరంకుశానికి వ్యతిరేకంగా సామాన్య మానవునికి సైతం అర్థం అయ్యే రీతిలో ఎన్నో కవిత్వాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి అని కొనియాడారు. ఒక్క సిరా చుక్క..వేయి మెదళ్లకు కలయిక అనే స్ఫూర్తితో... తెలంగాణ ప్రజలను జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. కవిగా ఉంటూ ఎన్నో రచనలు రాస్తూ తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని గుర్తుచేసారు. కాళోజీ నారాయణరావు నిరాడంబరుడు అని కొనియాడారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించిన వాటిలో ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం )సెప్టెంబర్ 10 మెట్రో కాన్ రియల్ వ్యాధితో బాధపడుతున్న ఏదుల గ్రామానికి చెందిన డీలర్ కోడిగంటి విహాన రంజిత్ కుమార్ అంకుర హాస్పిటల్ హైదరాబాదులో కూకట్పల్లి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని కోట్ల నరేందర్ రెడ్డిఏదుల సింగిల్ విండో డైరెక్టర్ గోపాల్ యాదవ్ ఉల్పాల శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ కృపాకర్ రెడ్డి రాగిరి కేశవులు కురుమూర్తి షావకుల రాముడు కె త్మాల జయ ప్రకాష్ అందరు కలిసి 29,000రూపాయలు తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది.

## ఈనెల 11న జరిగే చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

**- ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి**
**- బీడీ కార్మికులందరికీ 4వేల రూపాయలు జీవనభృతి అందించాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**




వేములవాడ,సెప్టెంబర్ 09,(నిజం చెపుతాం)వేములవాడ నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని మరియు బీడీ కార్మికులందరికీ నాలుగు వేలు జీవన భృతి ఇవ్వాలని ఈనెల 11న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని వారందరికీ వెంటనే ఇల్లు నిర్మించాలని స్థలం లేని వారికి స్థలమిచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఆరోపించారు ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని అన్నారు బీడీలు చేస్తున్న కార్మికులకు 4వేల రూపాయలు జీవన భృతి అందించాలని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఈనెల 11న నిర్వహించి చలో కలెక్టరేట్ కి ప్రజలు భారీగా హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్ ,సూరం పద్మ, నాయకులు చిలుక బాబు, సంజన, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మీరు ముఖ్యమంత్రి అవుతారా? అని అడిగితే...

కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సంబంధించి జరుగుతున్న ఊహాగానాలపై ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండో విడతలో మీరు ముఖ్యమంత్రి అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానం చెప్పకుండా, "దానికి కాలమే సమాధానం చెబుతుంది. నేను చెప్పను. ప్రపంచంలో ఎవరైనా ఆశతోనే జీవించాలి. ఆశ లేకపోతే జీవితమే లేదు" అని వ్యాఖ్యానించారు. ఇండియా టుడే కాన్క్లేవ్ సౌత్ 2025 కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిపై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం చేతుల్లోనే ఉంటుందని శివకుమార్ స్పష్టం చేశారు. "ఈ విషయం నాకు, నా పార్టీకి, సిద్ధరామయ్యకు సంబంధించింది. మాకు పార్టీ అధిష్ఠానమే సర్వస్వం. వారు ఏది నిర్దేశిస్తే దానికే కట్టుబడి ఉంటాం. వారి నిర్ణయాన్ని మేం శిరసావహిస్తాం" అని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, సుపరిపాలన అందించడమేనని ఆయన అన్నారు.

# వీర తెలంగాణ రైతంగా సాయుదా పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం

**- సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 10( నిజాం న్యూస్ )ఈ రోజు మహబూబాబాద్ పట్టణ లోని మల్లు స్వరాజ్యం నగర్ లో శాఖ కార్యదర్శి ముత్యం అధ్యక్షతన జరిగిన సమావేశం లో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ తెలంగాణ సాయుదా పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికొట్టాలని అన్నారు...తెలంగాణ రైతంగా సాయుదా పోరాటం నేటితరానికి ఆదర్శమని అన్నారు కానీ పోరాటానికి సంభంధం లేని బిజెపి కులాల మధ్య మతాల మధ్య ఘర్షణాలకు ప్రోత్సహస్తూ దేశంలో మతకాలహాలకు ఆజ్యం పొసే విదంగా మాట్లాఫుతున్నారని అన్నారు 1941నుండి 1951 వరకు సాగిన నైజం నవాబ్ నిరంకుసత్వనికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో విరోచత పోరాటం జరిగిందని అన్నారు ప్రజలపై దోపిడీ పిదనాలకు వ్యతిరేకంగా జరిగిన ఆ పోరాటం చరిత్రత్మకమైన పోరాటామని అన్నారు.దొడ్డి కొమరయ్య అమరాత్వంతో ప్రజలు సాయుదా పోరాటాన్ని ఉధృతం చేసారని 10లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకొన్నారు విరోచత పోరాటంలో గడీల పాలనకు స్వస్తి చెప్పి దొరలను భూస్వాములను పెత్తం దారులను నైజం పాలనలోని రజాకార్లను పటేల్.పట్వరిల వ్యవస్థలో బాంచన్ ని కాలుమొక్తా అన్న చేతులతో బందుకు పట్టి తరిమి తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు తెలంగాణ సాయుదా రైతంగా పోరాటంలో 4500మంది ప్రాణ త్యాగంచేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు...తెలంగాణ రైతంగా సాయుదా పోరాట చరిత్రలో చరిత్రలో ఎక్కడ బిజెపి ఆర్ ఎస్ ఎస్ స్వామి లేదని ఉంటే ఒక్క పేరు అయినా చెప్పాలని డిమాండ్ చేసారు అమరుల పోరాట స్పూర్తితో ఉద్యమించాలని పట్టణంలో గుడిసె వేసుకున్న నీరు పేదలకు ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే అంతవరకు ప్రజలపై దోపిడీ ఉన్నంతవరకు పోరాటాలు చేస్తామని హావచ్చరించారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి లు రేష్మ. మేకల వీరేష్.సురేష్.ఎద్దు మేఘన పార్టీ సభ్యులు గుడిసె వాసులు పాల్గున్నారు..

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**- రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రినీ నియమించాలి.**
**- జిల్లా కేంద్రంలో బీఈడీ ప్రభుత్వ కళాశాల నిర్మించాలి.**
**- ఎస్ఎంహెచ్ హాస్టల్స్ కి సొంత భవనాలు వెంటనే నిర్మించాలి.**
**- స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 9: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాల లో మరియు వికాస్ ఒకేషనల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీలు వేయడం జరిగింది అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం రాజకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ అలాగే విద్యారంగ సమస్యలు, తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బీఈడీ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించని నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు అధికారంలోకి రాగానే విద్యా రంగానికి 15 శాతం పైన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఒక దిక్కు పెండింగ్లో స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఉండటం వల్ల డిగ్రీ పూర్తి చేసి పై చదువులకు వెళ్లే విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్స్ ప్రైవేట్ కాలేజీలో యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వల్ల వారు చదువు మధ్యలోనే వదిలేసి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి అన్నారు. అలాగె ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని ఎడల రానున్న రోజుల్లో విద్యార్థులందరితో కలిసి ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఓటాయిలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 9 కొత్తగూడ మండల పరిధిలోని జడ్ పి హెచ్ ఎస్ ఓటాయి కాంప్లెక్స్లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్రోజు రమాదేవి గారు మాట్లాడుతూ, ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కాళోజీ రచనలు తెలంగాణ మాండలిక సొబగులను ప్రతిబింబించాయని ఆమె పేర్కొన్నారు.నా గొడవ, జీవన గీతం, అనకతలు, నా భారత దేశ యాత్ర, పార్థవ న్యాయం, కాళోజీ కథలు వంటి రచనలు తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్నాయని గుర్తుచేశారు.అలాగే కాళోజీ నినాదం “అక్షర రూపం దాల్చిన సిరా చుక్క లక్షమేదళ్ల కదలిక” నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కాళోజీ గారి సాహిత్య వారసత్వాన్ని స్మరించుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం సెప్టెంబర్ 9,(నిజం న్యూస్)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.పత్తిపాక గ్రామంలోని పల్లె దవాఖానా,అంగన్వాడి సెంటర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్,బంజేరుపల్లి లోని ప్రాథమిక పాఠశాల,లంబాడి తండా లోని ప్రాథమిక పాఠశాల,ధర్మారం గెస్ట్ హౌస్,తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం,నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పత్తిపాక ఉన్నత పాఠశాలలో ర్యాంపు,అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.మల్లాపూర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు వంట గది సెక్షన్, డార్మెంటరీ మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లంబాడితండా (బి) ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు.ధర్మారం మండలంలో ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహం మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండ్ చేయాలని,లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా,లక్ష రూపాయలు ముందస్తు రుణం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ధర్మారం మండలంలో కోటి 56 లక్షల ఎంతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి పనులు 40 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,మండల పంచాయతీ అధికారి రమేష్,పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి విద్యార్థులు గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్స్ గా ఎంపిక



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 9(నిజం న్యూస్) స్థానిక జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ కళాశాలకు విశేష గౌరవం లభించింది. గూగుల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్ ప్రోగ్రామ్లో జయముఖి విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు.దేశవ్యాప్తంగా 1100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రోగ్రామ్లో కొద్దిమందిని మాత్రమే ఎంపిక చేయగా, జయముఖి నుంచి సి.ఎస్.ఈ విభాగం థర్డ్ ఇయర్ విద్యార్థి పోకల సంతోష్, ఫైనల్ ఇయర్ విద్యార్థి పోకల మణికంఠ, సి.ఎస్.ఎం ఫైనల్ ఇయర్ విద్యార్థి అక్షయ్ కుమార్ ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల తరపున ప్రకటించారు.వీరు అంబాసిడర్లుగా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం, కొత్త టెక్నాలజీలను పరిచయం చేయడం, వర్క్షాపులు, ట్రైనింగ్ ప్రోగ్రామ్లు నిర్వహించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి మాట్లాడుతూ, “మా విద్యార్థుల ప్రతిభకు గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థ గుర్తింపు లభించడం గర్వకారణం. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాం” అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఒస్ట్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అకాడమీ డాక్టర్ హమీద్ పాషా, సి.ఎస్.ఈ హెడ్ డాక్టర్ జోసె మేరీ, డేటా సైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సి.ఎస్.ఎం హెడ్ ప్రొఫెసర్ వరుణ్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళోజీ జీవితం తెలంగాణకు అంకితం

**-తహశీల్దార్ సిహెచ్. నాగరాజు.**



బయ్యారం:సెప్టెంబర్.09.(నిజం చెపుతాం)ప్రజాకవి,స్వాతంత్ర్య సమరయోధుడు,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బయ్యారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు ప్రజాపక్షాన నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కనియాడారు.బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అంటూ నాగరాజు కీర్తించారు.కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ,చిరంజీవి, శ్రీ వాస్తవ, సిబ్బంది పాల్గొన్నారు

# ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో మెగా రక్తధాన శిబిరం



ఏటూరు నాగారం సెప్టెంబర్ 9(నిజం న్యూస్) ములుగు జిల్లా ఏటూరు నాగారం,కన్నయిగూడెం మండలం ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కన్నయిగూడెం రైతు వేదిక లో నిర్వహించడం జరిగింది. కన్నయిగూడెం రక్తదాతలు స్వచ్చందంగా గా వచ్చి 64 యూనిట్ల రక్తం అందించారు. కన్నాయిగూడెం మండల దాతల ద్వారా సేకరించిన రక్తం ను భద్రాచలం రెడ్ క్రాస్ బ్రాంచ్ వాళ్లకు ఈరోజు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంకు విచ్చేసిన కన్నయిగూడెం మండల మాజీ ఎంపీపీ జనగం సమ్మక్క , కన్నాయిగూడెము మెడికల్ ఆఫీసర్ స్నేహారెడ్డి , అగ్రికల్చర్ ఏవో మహేష్ మాట్లాడుతూ అన్ని దానల్లో రక్తదానం గొప్పదని, రక్తదానం చేయటం అంటే ప్రాణదానం చేయటం తో సమానము అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం కు చేస్తూ, రక్తకొరత లేని సమాజం కై అడుగులు వేస్తూ ఆదర్శం గా నిలుస్తున్న ముప్పనపల్లి సహాయ నిధి వ్యవస్థాపకులు అబ్బు సతీష్ మరియు సభ్యులను కొనియాడారు. రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్ లు అందచేసినారు. ఈ కార్యక్రమం లో సహాయ నిధి సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు.

# ఘనంగా..ప్రజా కవి కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) కాళోజీ జీవితం తెలంగాణకు అంకితం..ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకొని, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)%డ% కమిషనర్(ఎఫ్ ఎ సి)జె.అరుణ శ్రీ,మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ%లో.. ఆమహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు,ఎ సి పి.శ్రీ హరి,ఆర్ ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,మెప్మా టి ఎం సి రజనీ,సి ఓ లు, నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు నివాళులర్పించారు.

# డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి - తెలుగు భాష దినోత్సవం ఉత్సవాలు





**- ప్రిన్సిపల్ జుబేధ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహణ -ముఖ్య అతిథిగా చైర్మన్ చింతల నరేందర్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 9 (నిజం న్యూస్)డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి, తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనాలు, తెలుగు భాష వైభవాన్ని చాటి చెప్పే ప్రసంగాలతో కార్యక్రమాన్ని మరింత విశిష్టం చేశారు.ప్రిన్సిపల్ జుబేధ ఖాన్ మాట్లాడుతూ, “తెలుగు భాష అనేది సిరి సంపదల భాష. కాళోజి గారి రచనలు తెలుగు భాషకు, తెలంగాణ సంస్కృతికి చిరస్మరణీయ ముద్ర వేశాయి. విద్యార్థులు భాష పట్ల గౌరవం పెంచుకొని దాన్ని ఆచరణలో పెట్టుకోవాలి” అని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ, “తెలుగు భాషలోనే మనమూలాలు, మన సంస్కృతి ప్రతిబింబిస్తాయి. కాళోజి గారు తన కవిత్వం ద్వారా భాషను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమాజ సమస్యలకు అద్దం పట్టారు. భాషను కాపాడుకోవడం మన అందరి బాధ్యత” అని అన్నారు.అకాడమిక్ కోఆర్డినేటర్ జులూరి నిఖిల మాట్లాడుతూ, “తెలుగు భాషకు ఉన్న గొప్పతనం చెప్పలేనిది. విద్యార్థులు భాషపై గర్వించాలి, దాని సాహిత్యం నుండి స్ఫూర్తి పొందాలి” అని సూచించారు. సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోజి రచనల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. తెలుగు కవితా పఠనం, పాటలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 9, (నిజం న్యూస్)ప్రజా కవి కాళోజీ 111వ, జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం)రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో..ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేలు కొలిపిన,గొప్ప ప్రజాకవి కాళోజి అని,ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు.కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని,అన్నివేళలా ఆదర్శం అని అన్నారుకాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్,ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,మల్లేశం,వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు,సీపీఓ సూపరిండెంట్లు,సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సు హాజరైన సిపీఎం నాయకులు



ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలేరు పట్టణానికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.ఈ ప్రజా సదస్సులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,నాయకులు మోదిగాడి రమేష్,ఘనగాని మల్లేష్,వడ్డేమాన్ బాలరాజు,కాసుల నరేష్,ఘనగాని రాజు,బర్ల సిద్ధులు,వడ్డేమాన్ విప్లవ్,కూరెళ్ళ రవి,ఎర్ర రాజు,ఎండి.అమీర్ తదితరులు పాల్గొని సాయుధ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.

# ఘనంగా దేవస్థానాల పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 9: కాకినాడ నగరంలో రెండు అత్యంత ప్రాచీన దేవాలయాలకు చెందిన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కాకినాడ సంత చెరువు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం, దేవాలయ వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంల పాలక మండలిల అత్యంత ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాలను నిర్వహించారు. సంత చెరువు వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయ దేవస్థానమునకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా సొల్లేటి వెంకట నాగలక్ష్మి, మల్లాడి వీరబాబు, సత్యంశెట్టి రాజేష్, నేరేళ్ల పల్లవి, ఆకెళ్ళ ప్రసాద్, ఓలేటి తులసి ముత్యాల ప్రకాష్, పట్నాల వీర రాఘవ, వంక మాలతిలు ఈ కార్యక్రమం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే దేవాలయం వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్ గా పల్ల నారాయణ బాబు సురేష్ పాలక మండల్ సభ్యులుగా కాకి శ్రీనివాసరావు, భమిడిపాటి శ్రీకృష్ణ కాంతిలాల్ చౌదరి, కోడూరు కుమారస్వామి, బుంగా చిన్న నూకాలమ్మ, లవుడు సత్యవేణి, అరుగుల దేవి ప్రసన్న, ఎస్వీఎస్ఎస్ శైలజలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ రెండు కార్యక్రమాల్లో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరజిల్లాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయం దేవస్థానం కమిటీ దేవుని దర్శనం సజావుగా జరిపించాలని కోరారు. ఇదిగో ఒక బాధ్యతగా భావించాలని మండలి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, తుమ్మల బాబు, తలాటం సత్య, ఆకుల వెంకటరమణ, వివి స్వామి కార్యనిర్వహణాధికారి ఆర్ రాజేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజి జయంతి..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 09 (నిజం చెపుతాం)ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వనపర్తి లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా భాషా దినోత్సవం గా జరుపుకుంటుందని అన్నారు. కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని అన్నారు 1914లో కర్ణాటకలోని బీజాపూర్ లో జన్మించిన ఆయన నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని, ఆయన రచనలు ప్రజల హక్కులు సామాజిక చైతన్యం మరియు తెలంగాణ ఆస్తిత్వానికి ప్రతికగా నిలిచాయన్నారు. 1992లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు శ్రీమతి రాజీ, కర్ణాకర్ గౌడ్, రమేష్, రాములు నాయక్, నరసింహులు, యాదగిరి, రీనా, సునీత, సుగుణ, సుభాషిని, విష్ణు, చిట్టి, ప్రియాంక, పుష్పలత, అధ్యాపకేతర బృందం సయ్యద్ ఉనిస బేగం, శ్రీరాములు, విష్ణు, మహబూనిషా బేగం పాల్గొన్నారుూూ

# రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వైసీపీ ధర్నా



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు )సెప్టెంబర్ 9:- రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా సమస్యలతో బాధపడుతున్నారని వాటిపై ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా అన్నదాత పోరును కాకినాడలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో కార్యాలయం ఎదుట రోడ్లన్నీ నిర్మానుషమయ్యాయి. రాష్ట్రంలో రైతుల కోసం, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పంటల ధరలు, సేల్స్‌పై ప్రభావం పడి రైతులకు తగిన మద్దతు లభించక. పంటల ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడడం జరుగుతోందన్నారు. బియ్యం విషయంలో రైతులు సరైన ధర పొందలేకపోతున్నారని మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో పంటలకు అవసరమైన యూరియా ఎరువులు చాలా కొరతగా ఉన్నాయని తక్షణమే వాటిని రైతులకు అందించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. అనంతరం ధర్నా చేస్తున్న వారి దగ్గరికి కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు వెల్లి వినతిపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాసరావు, జమ్మలమడుగు నాగమణి, అల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కవోలు, కొంకుదురు పి హెచ్ సి హాస్పిటల్స్ వైద్య సిబ్బందితో వివిధ అంశాములపై సమీక్ష నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 09 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో బిక్కవోలు,కొంకుదురు పీహెచ్సిల వైద్యులు, సిబ్బంది,ఎంపీపీ,ఎంపీటీసీలతో హాస్పిటల్స్ లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,పీహెచ్సిల నిర్వహణ,తీర్మానాలు వివిధ అంశాలపై అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిసమీక్ష సమావేశ%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నల్లమిల్లి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు వైద్య సదుపాయాలు కల్పించడం కోసం అనేక పథకాలనుప్రవేశపెట్టడంజరిగిందని,అందులో భాగంగానే ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని,వాటి ద్వారా ప్రజలకు వైద్య సేవలు చేరే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్,పీహెచ్సిల వైద్యులు,సిబ్బంది,ఎంపీపీ, ఎంపీటీసీలు,బిక్కవోలు,కొంకుదురు గ్రామాల ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# బోథ్, సోనాల మండలాల్లో మంత్రి జూపల్లి పర్యటన



నేరడిగొండ సెప్టెంబర్ 09(నిజం చెపుతాం ) ఈ రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని ఆడే గజేందర్ కలిసి బోథ్ నియోజకవర్గంలోని తాజా పరిస్థితులను ఆయనకు వివరించారు. మంత్రి తో భేటీ తర్వాత ఆడే గజేందర్ మాట్లాడుతూ ఈ నెల 11న ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం హైదరాబాద్ నుండి నేరుగా బోథ్ మండలానికి 9:30కు చేరుకొని బోథ్ మండల ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు ప్రారంభిస్తారు మరియు బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్స్ లో పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పథకాలు అందిస్తారని తరువాత సోనాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని ఆడే గజేందర్ తెలిపారు

# మోడరన్ ఐఐటీ విద్యార్థుల ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 9..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం పట్టణానికి చెందిన ఎస్. ఎం. టి.జిఎండి మోడరన్ ఐఐటి స్కూల్ విద్యార్థులు మంగళవారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ నిమిత్తం రాజమండ్రి, బొమ్మూరు, కడియం,ద్వారపూడి సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... బొమ్మూరు పవర్ స్టేషన్ సందర్శన ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని, గైట్ కళాశాల సందర్శన ద్వారా గణిత పరిజ్ఞానాన్ని, కడియం నర్సరీలు సందర్శన ద్వారా జీవశాస్త్ర పరిజ్ఞానాన్ని, ద్వారపూడి ఆలయాల సందర్శన ద్వారా ఆధ్యాత్మిక భావాన్ని విద్యార్థులు పొందాలనే ఉద్దేశంతో ఈ ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు మాట్లాడుతూ.... ఐఐటీ లెజెండ్ డాక్టర్ చుక్కారామయ్య మార్గదర్శకత్వంలో తమ విద్యాసంస్థల్లో ఐఐటీ కోర్సు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కోర్సు వల్ల విద్యార్థి భవిష్యత్తులో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ఉన్నతమైన ప్రతిభ చూపగలడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోడరన్ హైస్కూల్ స్టాఫ్, ఐఐటీ సెక్షన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ఇందిరా క్రాంతి పథం సీసీకి సన్మానం



నేరడిగొండ సెప్టెంబర్ 09(నిజం చెపుతాం )నేరడిగొండ గ్రామం పేదరిక నిర్మూలన సంస్థ %ంవతీజూ అనిజూ% సీ సీ గా విధులు నిర్వస్తున్నా బండారి విద్యాసాగర్ మండలం లోని వడూర్ గ్రామానికి బదిలీ పై వెళ్లడం తో ఈ రోజు నేరడిగొండ గ్రామం లో సాయితేజ సంఘము సభ్యులు బండారి విద్యాసాగర్ కి సన్మానం చేసారు ఇట్టి సన్మానం అనంతరం సంఘ సభ్యులు విద్యాసాగర్ నేరడిగొండ మహిళ సంఘాలకు చేసిన సేవలను. పొదుపు పథకంపై అవగాహన కల్పించి సంఘాలని ముందుకు తీసుకెళ్లడం లో చేసిన కృసిని కొనియాడారు ఇట్టి సమావేశం లో లింగరాజు. కవిత. చంద్రకళ. వొస గంగామణి. గంగాధర్.గణేష్ ఉన్నారు

# చేసిన సేవలే ఎప్పటికి ఉండే గుర్తింపు



తలమడుగు సెప్టెంబర్ 09( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఉద్యోగి జీవితం లో బదిలీలు సహజం అని కానీ తన వృత్తి లో ప్రజలకు చేసే సేవ అనేది ఎల్లప్పుడూ గుర్తుండి పోయే బహుమతి అన్న సెర్ప్ సీసీ రమేష్ బదిలీలో భాగంగా అయన దేవాపూర్ క్లస్టర్ నుండి వేరే క్లస్టర్ కు బదిలీ అయినా సందర్భంగా మంగళవారం గ్రామ సంఘాల సభ్యులు వీవోఏ లు సీసీ రమేష్ ను బహుమతి అందించి సత్కరించడం జరిగింది మహిళ సంఘాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషించడం జరిగింది అని వృత్తి లో భాగంగా అయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో వీవోఏ లు శ్రీకాంత్ దత్తు కిషన్ మమత ఆయా గ్రామ సంఘాల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం!!

**- రైతులకు తక్షణమే యూరియా అందించాలి**

**- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి - సులువ జనార్ధన్**



జన్నారం,సెప్టెంబర్ 09,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో రైతులకు యూరియా సకాలంలో అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యూరియా కోసం ఇబ్బందిపడుతున్న రైతుల్ని ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతుల్ని వేరే ఎరువు బస్తాలు తీసుకుంటేనే ఒక యూరియా బస్తా ఇస్తామని రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు.దీంతో రైతులకు అదనపు భారం పడుతుందన్నారు.వారు ఆ పద్ధతి మార్చుకోవాలని రైతులకు కావలసిన యూరియా బస్తాలు ఇచ్చేసి రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల్ని ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఇబ్బంది పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులకు తగిన మోతాదులో సరిపడా ఎరువులను అందేవిధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ షాప్ యజమానుల మీద చర్యలు తీసుకొని రైతులకు సరిపడా ఎరువులు అందించాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున రాస్తారోకో,ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పత్తి దిగుబడి పై దిగాలు

**- అతివృష్టి తో అతలాకుతలం**
**- తెగుళ్లు సోకినా పంటలు**
**- దిగుబడి పై ప్రభావం**
**- ఆందోళన లో రైతంగం**



తలమడుగు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం (ప్రతినిధి) : ఆరుగాలం శ్రమించే రైతున్నకు ప్రతి సంవత్సరము ఏదో ఒక రూపంలో కష్టాలు తప్పడం లేదు కొన్ని సార్లు అతివృష్టి లేదా అనావృష్టితో ఏదో ఒక రూపంలో లో ప్రకృతి రైతాంగన్ని అతలాకుతలము చేస్తుంది ప్రతి సంవత్సరాము సాగు అయ్యే పంట విత్తనాల ఖర్చులు కూలీల ఖర్చులు పంటలో సస్యరక్షణ అంతర్ సేద్యం ఖర్చులు పెరుగుతున్నాయి ఇన్ని పెరిగిన రైతు పంట కు గిట్టుబాటు ధర పెరగడం లేదు దింతో రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది పంట మీద నమ్మకం తో అప్పులు తేవడం వల్ల చివరికి రైతుకి అప్పులే మిగులుతున్నాయి ఈ ఏడాది ఏప్రిల్ మే నెల నుండే వర్షాలు కురిసాయి దింతో వానా కాలం సీజన్ ప్రారంభంలో విత్తనాలు విత్తిన రైతన్నలు పంటల దిగుబడి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఈసారైన పంటలు ఆశించిన స్థాయిలో పండుతాయని ఆశించిన రైతాంగానికి తీవ్ర నిరాశే ఎదురైంది ఎకదాటిగా వర్షాలుకురుస్తునే ఉండడంతో వేసిన పంటలు ఎదుగుదల లేక రైతన్నలు దిగాలు చెందుతున్నారు ఆధిక వర్షాల కారణంగా పత్తిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది అందులో నుండి కోలుకొని రైతులకు తెగుళ్లు చీడ పీడలా రూపంలో లో మరో సమస్య ఎదురయ్యింది ఎపుగా వచ్చిన పంటలు ఆకులు రాలిపోవడం ఆకు తెగుళ్ల ట్రిప్స్ ఆకు ముడత వంటి వ్యాధుల వల్ల పత్తి పంట నిరసించి పోయి ఆకులు పూత కాయలు రాలిపోతున్నాయి దిగుబడి మీద ఆశతో ఇప్పటికే దాదాపు గా ఎకరాకు 25000 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు కు ఈ తెగుళ్లు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి దాంతో పాటుగా ఇంకా కొన్ని పంట పొలాల్లో వర్షం నీళ్లు నిలిచి ఉ ండడంతో మొక్కలు కుళ్లిపోయి పంట ఎదుగుదల క్షిణిస్తుంది దింతో రైతులు అదనంగా పత్తి పంట పైన రసాయనల పిచికారీ చేస్తున్నారు ఈ పిచికారీల వల్ల రైతులకు మరింత ఆర్థిక భారం పడనుంది

## ప్రేమ్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: సెప్టెంబర్ 9: (నిజం చెప్పుతాం)అంబర్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బస్తీలో కార్పొరేటర్ శ్రీ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా లో ప్రెషర్ మరియు కలుషిత మంచినీటి సమస్యపై కార్పొరేటర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రాంతంలో నూతనంగా 11 కెవి కేబుల్ వర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ప్రేమ్ నగర్ లో మంచినీటి లోప్రెషర్ సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో రేపు ఉదయం గౌరవ ఎమ్మెల్యే మరియు వాటర్ వర్క్స్ జిఎం స్వయంగా ప్రాంతానికి విచ్చేసి పరిస్థితిని సమీక్షించనున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక బస్తి ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సంతోష్ చారి, భార్గవి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాలోజీ నారాయణరావు జయంతి

**- చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించిన.**



మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణరెడ్డి.నేరేడుచర్ల, సెప్టెంబర్ 9/నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ భాషాదినోత్సవం, "ప్రజాకవి" "పద్మ విభూషణ్" కాళోజి నారాయణరావు జయంతి మహోత్సవాన్ని మంగళవారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు బట్టు మధు అధ్యక్షతన ఘనంగానిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ పి.సత్యనారాయణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్వాతంత్రోద్యమం,తెలంగాణసాయుధపోరాటంతెలంగాణ రాష్ట్రసాధనలక్ష్యంగా తన రచనలలో "తెలంగాణ యాస"కు పెద్దపీట వేసి తెలంగాణ యాస స్వాభిమానం చాటారని యాస ప్రాముఖ్యతను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కాలోజీదని"నా గొడవ"తదితర రచనలద్వారా మానవీయ విలువలు ఆవిష్కరించారని తెలుగు భాషకు- తెలంగాణ యాసకు ఆయన చేసిన సేవలను తెలంగాణసమాజం ఎన్నటికీ మరవదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. సైదులు, రషీద్ ఖాన్ , జానకి రాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, శ్రున్,ఎన్వెంకటేశ్వర్లు,భానుమతి"తెలుగుభాషోపాధ్యాయులు" బి బికోజి, టి రామమూర్తి, ఎం బాలు యాదగిరి,శ్రీనివాస్రెడ్డి,కాంప్లెక్స్పరిధిఉపాధ్యాయులు చల్లా వెంకటేశ్వర్లరావు, ఎం శ్రీనివాస్ రెడ్డి ఆర్పీలు శీనయ్య, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

**- 3000. రూపాయలు, 50 కేజీల రైస్ బ్యాగును అందజేసిన జంగిలి ఉపేందర్ రావు**



నాగారం సెప్టెంబర్ 09. నిజం చెపుతాం... నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో కొన్ని రోజుల క్రితం మాజి ఉపసర్పంచ్ ఎర్ర నరేష్ తండ్రి ఎల్లయ్య మృతిచెందగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 3000 రూపాయలు, మరియు 50 కేజీల బియ్యం అందించిన జంగిలి ఉపేందర్ రావ్. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో మాజి సింగిల్ విండో చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సరస్వతి వెంకన్న, జాన్ వెస్లీ, కడారు సోమ నరసయ్య, గట్టు రవి, బుక్కరాజ సోమయ్య, వంగూరు లింగమల్లు, రావుల లింగయ్య, కల్లెట్లపల్లి రాములు, వెంకన్న, సోమన్న, సూరయ్య, ఆకుల శంకరయ్య, తిగుల్ల వెంకన్న, కృష్ణమూర్తి, సోమయ్య, జంపాల జనార్ధన్, జయ రాములు, ఎర్ర సాయిలు, ఎస్కే హుస్సేన్, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, రాములు, కేశగళ్ల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

# పద్మశ్రీ, శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



నేరేడుచర్ల, సెప్టెంబర్ 9/నిజం చెపుతాం న్యూస్: శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకొని తేది: 09.09.2025 మంగళవారం నాడు పురపాలక సంఘ కార్యాలయం నందు కాళోజీ నారాయణ రావు జయంతి కార్యక్రమం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్వో జి.శ్రీనివాస రావు కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్. పి లు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర కమిటీని కలిసి అభినందనలు తెలియజేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన గౌతం రావు తూళ్ల వీరేందర్ గౌడ్ వేముల అశోక్ లను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

# మోడల్ స్కూల్ లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు



నాగారం సెప్టెంబర్ 09.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పసునూరు లో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ప్రజాకవి కాలోజి నారాయణరావు తెలంగాణ భాష సంస్కృతులకు ప్రతీక, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, తదుపరి కాళోజి నారాయణ గారి యొక్క చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, తెలుగు భాష ఉపాధ్యాయులు లింగరాజు, సోమసుందర్, , మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 9 నిజం చెప్పుతాం న్యూస్ న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. జీడిమెట్ల కు చెందిన న్యాయవాది బండారు సురేష్ బాబు పై కొందరు దుండగులు దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమించి ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. వృత్తి ధర్మంలో భాగంగా తమ వద్దకు వచ్చిన కక్షిదారుల తరఫున చట్టపరంగా కేసులను వాదిస్తూ చట్టానికి లోబడి పని చేస్తున్న న్యాయవాదులపై ప్రతివాద కక్షిదారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులకు పాల్పడటం దౌర్జన్యాలు చేయటం బెదిరించటం న్యాయ వ్యవస్థకే గొడ్డలి పెట్టన్నారు. తమ విధుల బహిష్కరణ కు సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎం ఎస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉ దారి యాదగిరి, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, చక్రాల వెంకటేశ్వర్లు, బానోతు శ్రీను నాయక్, గుగులోతు వెంకటేష్ నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి అఖిల ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం




గరిడేపల్లి సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) గరిడేపల్లి జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలో అన్ని సంఘాల ఆధ్యర్యం లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక కాబడిన మండల విద్యాధికారి పానుగోతు చత్రూ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. మంగళవారం రోజు సువర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు విద్య రంగానికి చేసిన సేవను కొనియాడడంజరిగింది. ఈ కార్యక్రమంలో యూ టీ ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి నాగేశ్వర రావు, జి. వెంకటరెడ్డి జిల్లాకార్యదర్శి బి బాల సైదిరెడ్డి, పి ఆర్ టీ యూ అధ్యక్ష కార్యదర్శులు వై.కృష్ణారెడ్డి, బి. సైదిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి దయాకర్, ఎస్ టీ యూ మండల అధ్యక్ష కార్యదర్శులు యం. నరసింహారావు, జి నాగరాజు పాల్గొన్నారు. అదే విధంగా కీతవారి గూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు యం సువర్ణ, గడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి నాగమణి, వెలిదండ ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి కే. కనకయ్య, పోనుగోడు జి హెచ్ ఎం నర్స కుమారి రాయినీ గూడెం జి హెచ్ ఎం నాగమణి, గానుగబండ జి హెచ్ ఎం పిచ్చయ్య, కల్మలచెర్వు జి హెచ్ ఎం పి. వీరబాబు, గరిడేపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాయిలు తో పాటు మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు

**- ఒక ఆధార్ కార్డుకు రెండు యూరియా**




గరిడేపల్లి సెప్టెంబర్ 9(నిజం చెపుతాం)గరిడేపల్లి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్లో మంగళవారం ఉదయం యూరియా విక్రయిస్తూ ఉండగా మండల రైతులు భారీగా వచ్చారు. నడిరోడ్డుపై క్యూ లైన్ లో నిలబడి మండుటెండలో చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఒక్క సీజన్ కి 7 మెట్రిక్ టన్నుల ఉపయోగంలో ఉండగా ప్రస్తుతనికి మూడు మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందించింది. రాష్ట్ర ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలమైంది. గరిడేపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం పడి కాపులు కాస్తున్న రైతుల కొంతమందికి అంది అందక ఇబ్బందులకు గురి అయ్యారు. పోలీసు వారు సెక్యూరిటీ ఇచ్చిన రైతులు గందరగోళంలో ఇబ్బందులకు గురయ్యారు. ఒక్క ఆధార్ కార్డు పై రెండు ఏరియా బస్తాలు ఇవ్వగా రైతుల అసంతృప్తికి గురయ్యారు. ప్రభుత్వం యూరియా అధిక మొత్తంలో దిగుమతి చేయాలని రైతులు కోరుచున్నారు.

## రాజీ మార్గమే... రాజ మార్గం : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం.**
**- ఈ నెల 13వ తేదీన "జాతీయ లోక్ అదాలత్"ను కక్షిధారులు సద్వినియోగం చేసుకోండి**




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 ( నిజం చెపుతాం)వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ పి ఎస్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13.09.2025 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ గారు అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 ( నిజం చెపుతాం) మంగళవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులు. అతనుహోతెలంగాణహోప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయహోసాంఘికహోచైతన్యాల సమాహారం.హోకవిత్వంహోరాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి.హో ఉద్యమంహో నడిపిన ప్రజావాది. మొత్తంగాహో తెలంగాణహో జీవిత చలనశీలి కాళోజీ.హోపుట్టుక,హోచావులుహోలేకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ.హోనిజాంహోదమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తనహోకలంహోఎత్తాడు.అతను స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని



జన్మదినాన్నిహో తెలంగాణహో ప్రభుత్వంహో తెలంగాణ భాషా దినోత్సవంగాహోచేసి గౌరవించింది.హోవరంగల్ లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ ,లక్ష్మణ్ ,మంగళ శశిరేఖ ,నిర్మల, శిరీష ,ప్రతాప్ ,నర్సింలు ,నరసింహ మరియు మాణిక్యప్ప విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజీ జయంతి







లోకేశ్వరం, సెప్టెంబర్ 09 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు చూపించారు. ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం లోకేశ్వరం మండలం లోని పుస్పూర్ ఉన్నత పాఠశాల నందు కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయుడు ఓడ్నం ముత్తన్న ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు చంద్రకాంత్, అశోక్,రాజశేఖర్,నరేంద్రబాబు, మధుకర్, నాగన్న లు పాల్గొన్నారు

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 9 (నిజంచెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీ ఈ వినీల్ గౌడ్,ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్



కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, ఓం ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు.

# కారు బైకు ఢీకొని వ్యక్తి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

గరిడేపల్లి సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయని గూడెం వద్ద బైకును కార్ ఢీకొని వ్యక్తి మృతి చెందగా ఇద్దరికీ గాయాలు అయ్యాయి. మంగళవారం రోజు జరిగిన ఈ రోడ్డు ప్రమాదం గురించి గరిడేపల్లి ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం





చింతలపాలెం మండలం, యర్రకుంట తండా గ్రామానికి చెందిన భూక్యా కృష్ణ తన తండ్రి బాధ్య, అత్త కమిలి తన యొక్క ఫ్యాషన్ ప్రో మోటార్ సైకల్ పై అవంతి పురం సంతకు గొర్రె పోటెల్లను కొనుటకు వెళ్లి, బేరం కుదరక తిరిగి హుజూర్ నగర్ మీదుగా సొంత గ్రామానికి వెళ్లుచుండగా సమయం అందాజా మధ్యాహ్నం 02-30 గంటల సమయంలో కృష్ణ, రాయినిగూడెం గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా హుజూర్ నగర్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కార్ డ్రైవరు కుమ్మరికుంట్ల ప్రణయ్ అను అతను తన యొక్క వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్షంగా నడుపుకుంటు వచ్చి, కృష్ణ మోటార్ సైకల్ ను ఢీకొట్టగా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భూక్యా బాధ్య (60 సం.రాలు) చనిపోగా, గాయపడిన కృష్ణ, కమిలినీ మెరుగైన చికిత్స నిమిత్త%శీ% కోదాడ తరలించినాము. మృతుని భార్య భూక్యా తిర్పి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంబించనైనదని ఎస్ ఐ తెలిపారు.

# తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన ఉప్పల్ డివిజన్ కమిటీ





**- రెండవసారి ఎన్నికైన మహిళ మోర్చా నాయకురాలు శిల్పారెడ్డిని**

**- ఓ బి సి మోర్చా రాష్ట్ర నాయకులు గంధం ఆనంద్ గౌడ్ ను కలిసి సన్మానించి న ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన నూతన కార్యవర్గ కమిటీని ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ గౌతమ్ రావు తుళ్ళ వీరేందర్ గౌడ్ ను వేముల అశోక్ తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డిని ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ లను రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నామ అనిత మద్దెల పద్మ ఆడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై..అఖిలపక్ష.. సమావేశం..

చర్ల సెప్టెంబర్9 (నిజం చెపుతాం) మండలంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోపార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై అఖిలపక్ష సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండలంలో రైతులు యూరియా కొరత తో చాలా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణం రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలి ప్రదాన రహదారులు భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వలన రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే మరమ్మతులు చేయాలి ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై మంగళవారం మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అఖిలపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.




# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి. మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్( సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి,(ఇండియన్ క్రానికల్) కదారి శ్రీనివాస్,(జయబేరి),



కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, (ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, (నేషనల్ ఎక్స్ ప్రెస్) గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, ఎం. చిత్తారి, సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలో.. కాళోజి రావు జయంతి వేడుకలు

చర్ల సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి జి. సుధాకర్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు సోమవారం జరిగాయి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు ప్రస్థానం వారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరును తన కవితలను ప్రస్తావించారు. శ్రీ కాళోజి ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపి జైలు జీవితం కూడా గడిపారన్నారు. పౌర హక్కుల సాధనలో క్రియాశీలకంగా ఉన్న ఆయన తూర ఒడే కమిటీలో సభ్యుడిగా కొనసాగారు. కాళోజి తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు




తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తీరు ను చెప్పారు. ఆయన రాసిన కవిత నా గొడవ సంకలనంలో సమకాలిన సామాజిక సమస్యలను ఏకరువు పెట్టిన విషయాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాల లో తెలంగాణ భాషా దినోత్సవం సంబరాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగురు సెప్టెంబర్: 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గుట్ట మల్లారం లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవ సంబరాలు ఘనంగా అంబరాన్నంటాయి ఈ సందర్భంగా విద్యార్థుని విద్యార్థులు అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు భాష గొప్పతనాన్ని తెలుపుతూ అనేక రకాల కవితలను శ్లోకాలను పద్యాలు ఆలపించారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు బిడ్డలుగా జన్మించడం గర్వకారణమని మనకు అనేకమంది కవులు భాష



గురించి అస్తిత్వం గురించి పోరాడారని వారిని తెలుగు భాష దినోత్సవ సందర్భంగా తప్పకుండా స్మరించుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అమూల్యమైన బహుమతులను ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఎకడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ప్రైమరీ ఇన్చార్జ్ పి పి టి ఇంచార్జ్ వెంకటరమణ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

**- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

**- ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు, సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మణుగూరులోని శ్రీశ్రీ నగర్ లోని నాగుల జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, “బాల కార్మిక వ్యవస్థ ఒక సాంఘిక దురాచారం. దీని వల్ల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడికి వెళ్లని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి, బాల కార్మికులు లేని



మండలంగా మణుగూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు బాలల హక్కులపై చట్టాలు, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, బాలల అక్రమ రవాణా నిషేధం వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు సీనియర్ అసిస్టెంట్ టిఎంసి దుబాక్ సీనియర్ అసిస్టెంట్ మాధవి ఆర్పీలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటు లో సీతారాం ఏచూరి కీలకపాత్ర

**- సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**

భద్రాచలం సెప్టెంబర్ 9(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలోని 13వ వార్డు ఏఎంసి కాలనీలో జరిగిన కా, సీతారా%శీ% ఏచూరి, మొదటి వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ని అధికారం నుండి దూరం చేయటం కోసం ఇండియా కూటమి ఏర్పాటు లో కీలకమైన పాత్ర పోషించినటువంటి కామ్రేడ్ సీతారాం ఏచూరి, అకాల మరణం చెందటం చాలా బాధాకరమని మొదటి వర్ధంతి సందర్భంగాఏ, ఏం ,సి కాలనీలో ఏర్పాటు చేసినటువంటి సభలో మాట్లాడటం జరిగినది ప్రజలందరూ లౌకిక తత్వంతో ,కులాలకు ,మతాలకు అతీతంగా ,అందరూ ,ఐక్యంగా జీవిస్తున్నటువంటి కాలంలో మతోన్మాద బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం వలన మరలా కులాలు, మతాలు విభజన పేరుతో అనేకమంది అనగారినా వర్గాలపై దాడులు చేస్తుండటాన్ని సీతా రామ్ ఏచూరి,తీవ్రంగా ఖండించే వారనీ ఇటువంటి సమయంలో ఆయన



లేకపోవడం చాలా బాధాకర మనీ ఆయన ఆశయ సాధన కోసమే మనందరం అంకితభావంతో రాబోయే కాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు,యూ జ్యోతి ,శాఖ కార్యదర్శి, సీత ,సభ్యులు అల్లాడి సత్యవతి ,రమ,గుండెలక్ష్మి కళావతి, శ్రీను, కృష్ణ, సుబ్బలక్ష్మి ,మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోళ్ళపాడు ప్రాథమిక పాఠశాలపై ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాచలం సెప్టెంబర్ 9(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టేకులపల్లి మండలం రోళ్ళపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల భవనం, ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రతా స్థితిని పరిశీలించారు. విద్యార్థులతో సూటిగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, పాఠశాలలో అందిస్తున్న మిడ్-డే మీల్ నాణ్యత, వసతుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల పఠన, రచన నైపుణ్యాలను అంచనా వేసే క్రమంలో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థులను బోర్డుపై వారి పేర్లు రాయమని సూచించి పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు, అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి లోపం చోటు చేసుకోరాదని స్పష్టంచేశారు. ప్రతిరోజూ



నిర్ణీత మెనూ అమలు అవుతున్నదో లేదో తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల హాజరు, బోధనా విధానాలను పరిశీలించిన కలెక్టర్ , అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని, నిర్లక్ష్యం లేదా లోపం తలెత్తితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు చిట్టిబాబు, పంచాయతీ సెక్రటరీ రాజు మరియు గ్రామస్తులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

పాలేరు, సెప్టెంబర్ 09 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు, పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ



భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు రమా దేవి, జాన్ పాషా, అబ్బాస్, కర్ణ, భూ భారతి ఆపరేటర్ శ్రీ హరి, అటెండర్లు నాగుల్ మీరా, నిహారిక పాల్గొన్నారు.

# శరవేంగంగా నూతన గ్రామపంచాయతీ భవనం పనులు

లోకేశ్వరం, సెప్టెంబర్ 09 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని అర్లి-గొడిసెర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భోజవ్వ గంగాధర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడీసీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎసిబి కి చిక్కిన నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి

**- నాలుగు లక్షలతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన మణిహారిక...**





గండిపేట్, సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం): నార్సింగి మున్సిపాలిటీ లో టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ మొదటి నుండి అవినీతి అధికారిగా ముద్ర పడిన మణిహారిక ఎసిబి వలకు చిక్కారు. తన చాంబర్ లో నాలుగు లక్షలు లంచం తీసుకుంటూ మంగళవారం ఎసిబి కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. 1000 గజాల ఓ ప్లాట్ విషయంలో ఎల్ ఆర్ ఎస్ కోసం మంచిరేవులకు చెందిన వినోద్ ధరఖాస్తు చేసుకోగా పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించకుని...ఎల్ ఆర్ ఎస్ ఫైల్ క్లియర్ చేయాలంటే 5 లక్షలు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక డిమాండ్ చేశారు. ఫీజు కట్టించుకుని ఫైల్ క్లియర్ చేయటానికి ఐదు లక్షలు డిమాండ్ చేస్తూండటంతో వారం రోజుల కిందట వినోద్ ఎసిబి కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎసిబి డైరెక్షన్ లో వినోద్ మణిహారికకు 4 లక్షలు ఇవ్వగా..... పక్కా ప్లానింగ్ తో ఎసిబి సిటీ డిఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది టిపిఓని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రిమాండ్ కు తరలించారు. మణిహారికతో పాటు ఇంకా ఎవరెవరి ప్రమేయం వుందన్న కోణంలో విచారణ చేస్తున్నట్లు....ఇంటి వద్ద మా టీమ్ తనిఖీలు చేస్తుందని ఎసిబి డిఎస్పీ గంగసాని శ్రీధర్ తెలిపారు. ఇంతకు ముందు లంచం తీసుకున్నట్లు ఫిర్యాధులు వస్తే వాటిని విచారిస్తామని....ఆదాయానికి మించి ఆస్తుల విషయంలో అన్ని కోణాలలో రెండు మూడు నెలల పాటు ఎంక్వైరీ వుంటుందన్నారు.

# పాలేరు చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఉచిత షూస్ పంపిణీ

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం**

**- కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ**

పాలేరు, సెప్టెంబర్ 09 ( నిజం చెపుతాం న్యూస్ )పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ.ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది.మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి



శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత. తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు షేక్ ఫరూక్ జన్మదిన వేడుకలు.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరూక్ తన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కుటుంబ సభ్యులుతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏ ఏ ఎఫ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ సమస్త ద్వారా అనాధ పిల్లలకు భోజనాలు, స్వీట్స్ పంపిణీ చేయడం విశేశాం, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో




చేసుకోవాలని, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. ఫరూక్ మాట్లాడుతూ నాకు చాలా సంతోషంగా ఉంది ఇల అనాధ పిల్లలతో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకు దేవుడిచ్చిన వారమని అన్నారు, నాకు వీలున్నప్పుడల్లా నాతోటి స్నేహితులతో కలిసి వీలైనంతవరకు అనాధ పిల్లలకు నాకు అయినంత సహాయం చేస్తానని చెప్పుకొచ్చారు.

# తెలంగాణ యాసను ప్రపంచానికి చాటిన మేధావి కాళోజి నారాయణరావు...!

**- లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య**

**- ఘనంగా తెలంగాణ తెలుగు బాషా దినోత్సవ వేడుకలు**

భద్రాచలం సెప్టెంబర్ 9(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బ్రిటిష్ కాలంలోనే తెలంగాణ యాస తెలుగు భాషలో ప్రశ్నించి తెలంగాణ తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేసిన మహా మేధావి కాళోజి నారాయణరావు అని కాళోజి జయంతిని తెలంగాణ తెలుగు భాష దినోత్సవం గా నిర్వహించుకోవడం ఎంతో గర్వకరం అని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య అన్నారు. మంగళవారం కాళోజి 111వ జయంతి సందర్భంగా నిర్వహించిన తెలంగాణ తెలుగు భాష దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సాయి సూర్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని భాషలు నేర్చుకున్న తెలుగు భాష గొప్పతనాన్ని మరువరాదని



అన్నారు. అమ్మ ప్రేమలో ఎంత మధురం ఉంటుందో తెలుగు భాషలో అంత మాధుర్యం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కాళోజి నారాయణరావు తెలంగాణ యాసలో ఎన్నో కవితలు కథలు రచించారని తెలుగు భాషా పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ 1992లో ఆయనకు పద్మభూషణ్ అవార్డు సైతం లభించిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి కాళోజి నారాయణరావు జయంతి రోజున తెలంగాణ తెలుగు భాష దినోత్సవం గా నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది కవులు కళాకారులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని అలాంటి కవులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇటువంటి వేదికల ద్వారా నూతన కళాకారులను గుర్తించే అవకాశం లభిస్తుందని సాయి సూర్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి తులసీదాస్ అధ్యక్షత వహించగా భూషణ్ రావు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్న లేకున్నా ప్రజాసేవ ముఖ్యం అంటున్న మాజీ సర్పంచ్

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం పరిధిలోగల వేపల సింగారం మాజీ సర్పంచ్ అన్న శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ పెద్ద కాలవ దగ్గర ఆర్ అండ్ బి రోడ్డుపై మొగలిరేకులు గుంటలు పట్టడం వల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఆలోచించి మేళచెరువు మైహెూం సిమెంట్



వారిని సంప్రదించి రోడ్లో గల గుంటలను కంకలతో పూర్తి సదన చేయడం జరిగినది పదవితో సంబంధం లేకుండా పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ ప్రజల కోసం సేవ చేస్తున్నారు అదే కాకుండా అదే రోడ్డుపై ప్రయాణిస్తూ ఉన్న ఒక కిందపడి ఇంటి విరగడం జరిగినది కావున అది ఆలోచించి మై హెూం సహాయముతో రోడ్డుపై ఉన్న గుంటలను పూర్తి చేయడం జరిగింది

# బద్ధం మహిపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ కన్వీనర్ గోపాల సంజయ్...

గండిపేట్, సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో కార్యదర్శిగా నియమితులైన బద్ధం మహిపాల్ రెడ్డికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ అసెంబ్లీ కాంసెన్సీ కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని చేపడతామని ఆయన అన్నారు.



# మాతృ మరణాలపై సమీక్ష సమావేశం

రామగుండం సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో..మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశమునకు డాక్టర్ వి.వాణిశ్రీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,చైర్ పర్సన్ గా నిర్వహించారు. జిల్లాలో..ఒకటి మాతృ మరణం జరిగినది ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,రాఘవాపూర్ పరిధి కి చెందినది.ఆ మాతృ మరణం కారణాలపై స్థానిక సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.మాతృ మరణాలు నివారించుటకు ఎర్లీ రిజిస్ట్రేషన్,నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలను చేయించడం,బర్త్ ప్లానింగ్ చేయడం మరియు హైరిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స లను ఆస్పత్రి యందు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమములో.. ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్.బి.కిరణ్ కుమార్,గైనకాలజిస్ట్ లు డాక్టర్



సదానందం,డాక్టర్ స్రవంతి,అనస్తీయా డాక్టర్ భవాని,వైద్య అధికారి డాక్టర్ మమత,శ్రీమతి వి.జమున,నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది..

రామగుండం సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి,పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా..పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ...సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు.సత్యాగ్రహ మహోద్యమంలో..పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం



గడిపారని తెలిపారు.విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా..పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు.ఈ కార్యక్రమంలో.. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

జడ్చర్ల సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం) జడ్చెర్ల మున్సిపాలిటీ 14వ వార్డు నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ లో త్వరలో జరగబోయే బతుకమ్మ సంబరాల కోసం కావాల్సిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మునిసిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలతనర్సిములు , మునిసిపల్ కమీషనర్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతయ్య, రాజు పాల్గొన్నారు.



# సి పి గెట్ వృక్ష శాస్త్రం పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో విజయధంకా మోగించిన బి ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు

జడ్చర్ల సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయ డంకా మోగించారు. కళాశాలకు చెందిన 4 విద్యార్థులు వృక్షశాస్త్రంలో ప్రవేశ పరీక్ష రాయగా వారికి మంచి ర్యాంకులు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకన్య తెలిపారు. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఆన్లైన్ జూమ్ లో ఉచిత పీజీ ప్రవేశ పరీక్ష కోచింగ్ తరగతులు నిర్వహించారు. ఈ కోచింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జె .శైలజ 4వ ర్యాంక్ కైవశం చేసుకోగా, ఎస్ గీతాంజలి 23వ ర్యాంకును, వి. వనజ 227 ర్యాంక్ ను, ఆర్ అరుణ 361 ర్యాంకులను సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి . సుకన్య , వృక్ష శాస్త్ర విభాగ అధ్యాపకులు డా. బి.సదాశివయ్య మరియు కె. లత, డా. సులేమాన్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, కళాశాల అధ్యాపక అధ్యాపకరేతర బృందం



విద్యార్థులను అభినందించారు.కాగా ఈ విద్యార్థులందరు గ్రామీణ నేపథ్యం కలవారని, వీరిలో పట్టుదల, కృషి కి అధ్యాపకులు లత, నర్మదా సదాశివయ్య లు ఇచ్చిన శిక్షణ మరింతగా ఉపయోగపడిందని ప్రిన్సిపాల్ తెలిపారు. మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా చేనేత తువాళ్ళతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందించారు. విద్యార్థులు ఇలాగే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధ్యాపకులు దీవించారు.

# గిరిజన సంక్షేమ శాఖలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ను కోరిన తేజావత్ వాసు నాయక్**
**- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 09 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ను కలిసి మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, వార్డెన్ లకు సాధారణ బదిలీలు కావడం జరిగింది. ఆ బదిలీలలో బి సక్రు, బి కిషన్, బాబు, హరి సింగ్, హీరా సింగ్, నరసయ్య మరియు వార్డెన్ పద్మ , సోమని అయినటువంటి కొంతమంది ఉపాధ్యాయులు వార్డెన్ లు తమకు బదలి అయిన ప్రదేశాలకు వెళ్లకుండా అక్రమ మార్గంలో అక్రమ డిప్యూటేషన్ పేరుతో



అక్రమ సంపాదన కోసం గతంలో పనిచేసిన స్కూల్లోనే పనిచేస్తున్నారు. అదేవిధంగా కొంతమంది వార్డెన్లు కూడా అక్రమ డిప్యూటేషన్లను పొంది ఉన్నారు. కావున వీరి యొక్క అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దుచేసి వారికి బదిలీ అయిన ప్రదేశాలలో పంపించాలని కోరారు. భవిష్యత్తులో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ మరియు కమిషనర్లను కలిసి మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్ల తో పాటు వివిధ అవినీతి అక్రమాల గురించి రాష్ట్రస్థాయి అధికారులను కలిసి వినతి పత్రం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలాజీ నాయక్, ధరావత్ హాతి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి

**- తెలంగాణ భాష దినోత్సవం**

ఏటూరు నాగారం సెప్టెంబర్ 9 (నిజం న్యూస్)స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు తేదీ.09.09.2025 నాడు కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్,డి. నవీన్ అధ్యక్షత వహించి కాళోజీ చిత్రపటానికి పూలమాల ధారణ చేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. తెలుగు విభాగ అధిపతి కె. సంపత్ గారు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష, తెలంగాణ అస్తిత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు కాళోజి అని కొనియాడారు. కాళోజి కొన్ని కవితలను విద్యార్థులకు వినిపించారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సి హెచ్. వెంకటయ్య మాట్లాడుతూ కాళోజి నా గొడవ సంపుటి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో"ప్రస్తుతం మనం



అనుసరించే నడవడిక మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది అనే అంశం పై వ్యాసరచన పోటీని తెలుగు , ఆంగ్లంలో విద్యార్థులకు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్, పి. జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, రాజశేఖర్, శ్రీధర్, భావన, భాస్కర్, భారతి, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గొడవలు వద్దు రాజీలు ముద్దు

గోవిందరావుపేట ప్రతినిధి సెప్టెంబర్9(నిజంచెపుతాం) పస్రా పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా...? గొడవలు వద్దు-రాజీ లు ముద్దు వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసి పోతాయి మీరే తేల్చుకొండి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...?మీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ నేటి నుండి 13-09-2025 వ తారీఖు వరకు జె ఎఫ్ సి ఎం ములుగు కోర్టులో



"నేషనల్ లోక్ అదాలత్" ఉంది కాబట్టి మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును.. యాక్సిడెంట్ కేసులు కొట్టుకున్న కేసులు చీటింగ్ కేసుల కుప్రెస్ నోట్:-పస్రా పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా...? గొడవలు వద్దు-రాజీ లు ముద్దు -వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసి పోతాయి మీరే తేల్చుకొండి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...?మీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ నేటి నుండి 13-09-2025వ తారీఖు వరకు జే ఎఫ్ సి ఎం ములుగు కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉంది కాబట్టి మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును.. యాక్సిడెంట్ కేసులుకొట్టుకున్న కేసులు చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు . వివాహ బంధానికి సంబంధించిన కేసులు. చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి...ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తు లు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని జె ఎఫ్ సి ఎం ములుగు కోర్ట్ కు రావాలి.అని పస్రా ఎస్. ఐ కమలాకర్ తెలిపారు సంబంధించిన కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి...ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తు లు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని జె ఎఫ్ సి ఎం ములుగు కోర్ట్ కు రావాలి.అని పస్రా ఎస్. ఐ కమలాకర్ తెలిపారు

# 13న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

**- మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా జాతర ఏర్పాట్లు**
**- ఈ నెల 13 వ తారీఖున మేడారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి... మంత్రి సీతక్క**
**- ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం...**
**- మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం అంతటా తెలిసేలా పనులు నిర్వహిస్తాం...**
**- మేడారం దేవతల పైన రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు ఆ దేవతల శాపాలు తగులుతాయి...**
**- శవ రాజకీయాలు చేయడం కాదు, దమ్ముంటే ప్రజాసేవ చేయండి...**
**- ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తాం...**



గోవిందరావుపేట ప్రతినిధి సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల పదమూడున మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే యాభై మూడు వేల ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా ఇరవై రెండు వేల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, పదిహేను వందల ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**

బయ్యారం:సెప్టెంబర్.09.(నిజం చెపుతాం)బయ్యారం మండలం కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మావో నాయకత్వంలో 1949లో రిపబ్లిక్ చైనా కమ్యూనిస్టు పార్టీని నిర్మించి షాంకైషేక్,కుమింగ్ టాప్ భూస్వామ్యవాదులకు వ్యతిరేకంగా సన్ యెట్ సేన్ కూటమి ఏర్పాటు చేశాడన్నారు.గొరిల్లా సైన్యం ద్వారా రెండు లక్షల సైన్యం, ఎర్రసైన్యంతో లాంగ్ మార్చ్ చేసి సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి గావించాడని ఆయన అన్నారు.భౌగోళికంగా మన దేశం కూడా చైనాకీ సరూప్యమైన భౌతిక



పరిస్థితులు ఉంటాయని,దానికి అనుగుణంగా మన దేశంలో కూడా చైనా తరహా పరిస్థితులకు అనుగుణంగా అనుభవించడం ద్వారా సామాజికంగా,సాంఘికంగా, రాజకీయంగా మార్పులు తీసుకురావడం ద్వారానే ప్రజలకు విముక్తి కలుగుతుందని ఆయన అన్నారు.కామ్రేడ్ మావో చైనాలో భూ పంపిణీ చేసి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేశాడని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాడన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం,నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం,కొదమూరు నాగేశ్వరరావు, రమేష్,ఐలయ్య,శేషు,శంకర్,మురళి, సుధాకర్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డి భార్య ప్రథమ వర్ధంతికి హాజరైన హరీష్ రావు కేటీఆర్

జడ్చర్ల సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం) కీ.శే. చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు .మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే.చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట మండలం ఆవంచ గ్రామం లో విగ్రహావిష్కరణ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ గారు, మాజీ మంత్రులు హరీష్ రావు , డా.సి.లక్ష్మారెడ్డి .శ్వేత విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు అనంతరం ఆవంచ గ్రామం లో వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు

# మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో ఫోటోలు, హాజరు పేరున వేధింపులు ఆపాలి

**- పట్టణ కమిటీ అధ్యక్షురాలు..**



జడ్చర్ల సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)మంగళవారం మున్సిపల్ నూతన కార్యవర్గం మొదటి సమావేశం మంగళవారం బాదేపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ నన్ను అధ్యక్షురాలుగా వి. ఇందిరమ్మ,ను ప్రధాన కార్యదర్శిగా 13వ సారి ఆకుల వెంకటేష్, ను గత నెల 22తేదీన మహాసభల సందర్భంగా 40 మందితో కార్యవర్గం ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు, జిల్లా కమిటీ కి మా తోటి కార్మికుల కు ధన్యవాదాలు తెలియ చేస్తున్నామని అన్నారు . ఈ సమావేశం లో ముఖ్యంగా కార్మికులనుతెల్లవారుజామున 5 గంటలకు హాజరు పేరుతో జవాన్లు వేధిస్తున్నారని కొత్తగా వచ్చిన శానిటరీ ఇన్స్పెక్టర్ లేనిపోని నిబంధనలపేరుతో మహిళల కార్మికులను పురుషుల 10 నిమిషాలు లేట్ అయిన కూడాడ్యూటీకి తీసుకోనేదిలేదు అని రక రకాలుగా చాలా వేధిస్తున్నరు అని మానసికంగానే కార్మికులు కృంగిపోతూ తమ అభిప్రాయాన్ని కమిటీ దృష్టికి తీసుకుని వచ్చారని,, పార్కులలో పనిచేసే మహిళలను దూరప్రాంతాలల్లో పార్కులకు వెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారని, పెద్ద ఫోన్లో లేకుంటే తీసుకొని మీ ఫోన్లలో ఫోటోలు దింపి ఇన్చార్జికు పెట్టాలని, కార్మికులు, సభ్యులు కమిటీ తెలిపినట్లు వేధింపులు మానుకోవాలని కమిటీకి విన్నవించారు తదుపరి అధ్యక్ష కార్యదర్శులు కమిటీ నిర్ణయం మేరకు సోమవారం రోజున కమిషనర్ గారిని, చైర్పర్సన్ గారికి కలిసి రాతపూర్వకంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతూ వినత్పత్రం ఇస్తామని అన్నారు. డిమాండ్లు మరియు స్థానిక సమస్యలు..2012 నుంచి 2014 వరకు ఈపీఎఫ్ సమస్య ఉన్నది చనిపోయిన కార్మికుల కుటుంబాలకు మిగిలిన కార్మికులకు ఆ యొక్క ఈపీఎఫ్ రూపాయలు వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని.ఈపీఎఫ్ సంస్థకు ఇప్పటివరకు 40లక్షలు చెల్లించినామని, గతంలో పనిచేసిన కమిషనర్లు చెప్పుతూ వచ్చారని, కానీ నేటికీ కార్మికుల వ్యక్తిగత ఖాతాలలో మరియు చనిపోయిన కార్మికుల న్యాయం జరగలేదని దీనిపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు.మరియు పెనాల్టీ రూపకంగా 99 లక్షల రూపాయలు చెల్లించిన గతం లో పని చేసిన కమిషనర్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మాకు ఉన్న సమాచారం ఈపీఎఫ్ కుంభకోణం పైన తక్షణం విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈపీఎఫ్ సమస్య పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజాభవన్ పూలే ఇంచార్జ్ ఐఏఎస్ మేడం ముఖ్యమంత్రి కార్యాలయంనకు వినపత్రం ఇచ్చామని మరియు స్థానిక కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కూడా వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఈపీఎఫ్. సమస్య పరిష్కారం అయితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు ఈ ఈపీఎఫ్ కుంభకోణం విషయమై ఎంక్వాయిరీ చేయించాలని కోరినారు.అలాగే చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కృష్ణ,మహేష్ లు మాట్లాడుతూ గత సంవత్సరంకార్మికుల కు ఇచ్చిన ఒక డ్రెస్ కు కూడా కుట్టుకుని ఇవ్వలేదని మహిళలకు జాకెట్ కుళ్ళు ఇవ్వలేదని పనిముట్లు కూడా ఇవ్వడం లేదని, శానిటేషన్ జవాన్లు చిత్ర విచిత్ర నిబంధన ల పేరుతో శానిటేషన్ విభాగం కార్మికులను వేధింపు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు, అంజమ్మ, అనూష, స్వరూప అలివేలు, చంద్రకళ, శ్యామల, యాదయ్య, దేపల్లి రాజు, వినోద్, గిద్ద శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ హై స్కూల్ కు ఆంఫీల్ ఫైర్ స్పీకర్ బహుకరణ

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 09( నిజం న్యూస్) మంగళవారం రోజు కేసముద్రం పట్టణ కేంద్రంలోని హై స్కూల్ కు ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను మంగళవారం నాడు బొట్టు రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా బొట్టు రమేష్ మాట్లాడుతూ... ఇది విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా పాఠశాల కార్యక్రమాలు, సమావేశాలు, ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలలో ఉపయోగపడుతుందని అన్నారు. ఇది పాఠశాల అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి ఆంఫీల్ ఫైర్ స్పీకర్ ను బహుకరించినందుకు బొట్టు రమేష్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులడు బి రాజు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# చదువుకునే విద్యార్థులకు శాపంగామారిన యూరియా పంపిణి

**-పంచాయతీలు,పాఠశాలలే రైతు సొసైటీలకు అడ్డాలు....?**
**-పంచాయతీ కార్యాలయాలే.. ఎరువులకు గోడౌన్ లా..?**
**-ప్రభుత్వ పాఠశాలలో యూరియా కోసం రైతుల క్యూపన్ల కోసం క్యూ లైన్.**
**-చూసి చూడనట్లు అధికారులు**



బయ్యారం:సెప్టెంబర్.09.(నిజం చెపుతాం)రైతులకు సేవ చేసేందుకు రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేటందుకు,గ్రామపంచాయతీలను గోడౌన్ అడ్డాలుగా వాడుకుంటూ,తమ కార్యకలాపాలను నాయకులు గత కొన్ని సంవత్సరాలుగా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఈ మధ్యకాలంలో రైతులకు యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు. యూరియా కొరత రైతులకు శాపంగా మారినా,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కూడా యూరియా శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే బయ్యారం మండలంలోని రైతు సహకార సంఘం కార్యాలయం మండల కేంద్రంలో గత అనేక సంవత్సరాలు నుండి కొనసాగుతుంది.ఈ మధ్యకాలంలో గత రెండు మూడు సంవత్సరాల నుండి సొసైటీ అనుబంధంగా పలు గ్రామపంచాయతీ పరిధిలో సొసైటీ అనుబంధ సెంటర్ లను కొనసాగిస్తూ రైతులకు చేరువగా సేవలను అందిస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు.ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలనందు పెద్ద ఎత్తున రైతులు గుమికూడి క్యూ లైన్ లు కట్టి కూపన్ల కోసం బారులు తీరి వ్యవసాయ,రెవిన్యూ,పోలీసుల పర్యవేక్షణ లో కూపన్ ల కోసం ప్రభుత్వ పాఠశాల నడుస్తున్న సందర్భంలోనే రైతుల అక్కడికి చేరుకొని పెద్ద ఎత్తున గుమి కూడడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.సాయంత్రం 3 గంటలకే బడి గంట కొట్టి ఇంటికి పంపించినట్లు సమాచారం.ఈ విషయంపై తల్లిదండ్రులు యూరియా కోసం ప్రభుత్వ పాఠశాలను ఉపయోగించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.చదువుకునే విద్యార్థులు మా తల్లిదండ్రులు యూరియా కోసం మా స్కూలుకు వచ్చారేంటని ఒకింత ఆందోళనకు గురయ్యారు.గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే సొసైటీ నిర్వాహకులు ఓ గదిని గోడౌన్ గా మార్చి యూరియాను నిలువ చేశారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలో రైతుల క్యూ లైన్ లో అధికారులు రాసే కూపన్ లను తీసుకొని గ్రామపంచాయతీలోని యూరియా నిల్వ గోడౌన్ వద్ద చేరుకొని యూరియా కట్టలు రైతులకు అధికారులు పంపిణీ చేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారిని దేవేంద్ర చారిని వివరణ కోరగా పాఠశాల నడుస్తున్న సమయంలో రైతులు అక్కడికి వస్తున్న విషయం నాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, పాఠశాల విధుల సమయంలో విద్యార్థుల చదువులు ఆటంకం కలగకుండా సంబంధిత విద్యాశాఖ నుండి పాఠశాల ఆవరణలో రైతుల యూరియా కట్టల కోసం కూపన్ల కోసం అధికారుల అనుమతి తీసుకోవాలని,దీనిపై పరిశీలన చేసి వివరాలు తెలుసుకుంటానని తెలిపారు.దీనిపై ఎంపీడీవో విజయలక్ష్మి నీ వివరణ కోరగా ఉప్పలపాడు గ్రామపంచాయతీలో సొసైటీ సబ్ సెంటర్ కోసం పంచాయతీ కార్యాలయ గదిని వాడుకున్నట్లు తమకు తెలియదని,అది ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారో నాకు సమాచారం తెలియదు.పై అధికారులను అడిగి తెలుసుకుంటానని బదులిచ్చారు.దీనిపై మహబూబాబాద్ జిల్లా డిపిఓ హరి ప్రసాద్ ను ఫోన్ లోవివరణ కోసం ప్రయత్నం చేయగా,మీటింగ్ లో ఉన్నా అని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలీ

ఇల్లంతకుంట సెప్టెంబర్ 9(నిజం చెపుతాం) గాలిపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులు అరికట్టడంలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతమైన అంబేద్కర్ కాలనిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఇట్టి శిబిరంలో 76 మంది చేకపు చేసుకున్నారు మలేరియా టెస్ట్ బి పి, షుగర్ పరీక్షలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేశారు ఈ డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ గాలిపల్లి పల్లె



దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలందరు నిరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు భారతి, లక్ష్మి, సరిత, ప్రజలు, మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆలేరు మండల నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) కల్లుగీత కార్మిక సంఘం ఆలేరు పదవ మండల మహాసభ ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు వృత్తిలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని,వారిని సంఘటితం చేసి చైతన్యపరిచి వారి సమస్యలపై ఉద్యమాలు నిర్మించడం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు.పదవులు అలంకరణకోసం కాదని,బాధ్యతల కోసం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి,మండలంలో కల్లుగీత కార్మిక సంఘం ప్రతిష్టను పెంచాలని,గీతకార్మికుల సమస్యలపై పోరాటాలను మరింత ఉదృతం చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ తరపున నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన మండల కమిటీ లో గౌరవ అధ్యక్షుడు మిట్ట శంకరయ్య,అధ్యక్షుడు కొరకొప్పుల కిష్టయ్య,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,ఆఫీసు బేరర్లు గా



సూదగాని సత్యరాజయ్య,పూజారి కుమారస్వామి,నల్లమాస తులసయ్య,మాటూరి కృష్ణమూర్తి,బండి రాములు,దూసరి మురళీధర్,దొంకేన మహేష్,దంతూరి వెంకటేష్,కొంతం కృష్ణమూర్తి,బండి నరేందర్,దూడల శ్రీనివాస్,గడ్డమీది సత్తయ్య,భీమగాని నర్సయ్య,కార్యవర్గ సభ్యులు గా కోటగిరి బాలరాజు,తండా మధు,తండా ఉప్పలయ్య,నామాల కృష్ణమూర్తి,ఘనగాని మల్లేశం,సూదగాని సురేష్,బైరీ మహేందర్,గడ్డమీది సాయినాథ్ లు ఎన్నికయ్యారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతోన్మాదులు వక్రీకరణ ప్రయత్నం - ఎంఏ ఇక్బాల్



ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) తెలంగాణ సాయుధ పోరాటంలో కుల మత భేదాలకు అతీతంగా ప్రజలు నిజాం నిరంకుశత్వాన్ని ఎదుర్కొన్నారని,కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోరాటాన్ని మతోన్మాద శక్తులు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు.జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలు సదస్సుకు ఆలేరు నుంచి బయలుదేరే ముందు ఆయన మాట్లాడారు.భూమికోసం,భుక్తి కోసం,వ్యక్తి విముక్తి కోసం సాగిన ఈ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు హిందూ %-% ముస్లిం పంచాయతీలాగా చూపించడం ద్వారా సమాజాన్ని తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు.యువత, మీడియా,మేధావులు వాస్తవాల ఆధారంగా ప్రజలకు నిజాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు.అలాగే, 1947లో ఆలేరు రైల్వే గేటు వద్ద,కొలనుపాక రోడ్డులోని సిపిఎం కార్యాలయం సమీపంలో జరిగిన సంఘటనను ఆయన గుర్తుచేశారు.కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్న ప్రదర్శనపై నిజాం సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపింది.ఆ ఘటనలో పూసలోజు వీరయ్య,రెండ్ల పుల్లయ్య,ఎలగందుల లక్ష్మీ నరసయ్య,బీరు నారాయణ,చిన్నం సాయిలు వంటి కార్యకర్తలు మరణించారని,మాజీ ఎమ్మెల్యే ఏసి రెడ్డి నరసింహారెడ్డి తొడలో తూటా దూసుకెళ్లిందని వివరించారు.చరిత్రను వక్రీకరించడం సిగ్గుచేటు చర్య అని ఎంఏ ఇక్బాల్ తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఈ సదస్సుకు ఆలేరు నుండి మొరిగాడి రమేష్,ఘనగాని మల్లేష్,వడ్డేమాన్ బాలరాజు,కాసుల నరేష్,ఘనగాని రాజు,బర్ల సిద్ధులు,వడ్డేమాన్ విప్లవ్,కూరెళ్ళ రవి,ఎర్ర రాజు,ఎండి.అమీర్ తదితర నాయకులు తరలి వెళ్లారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 9(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామంలో ఇటీవల భూషి లక్ష్మమ్మ మృతి చెందారు వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్, ఎర్ర లింగారెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు, ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి, మల్లెపల్లి శంకర్, ఎడ్ల కాడి కాశి,దుర్గం



ఐలమల్లు, ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్, భూషి మహేష్, భూషి శివ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి**



ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని,వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా వడ్డేపల్లి వెంకటయ్య, జహీర్‌లపై ఇటీవల చోటుచేసుకున్న దాడులను ఆయన కోర్టు ఎదుట జరిగిన నిరసనలో ప్రస్తావించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారాయనీ,ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్టు వ్యవహరిస్తోందనీ,వెంటనే రక్షణ చట్టం ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా కార్యదర్శి సీసా శ్రీనివాసులు,నెల్లూరు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్,కె.వి. ప్రసాద్,హైకోర్టు అడ్వకేట్ బద్దం నరసింహారెడ్డి,తోటకూరి రాజు,గ్యార పోశెట్టి,సిద్ధులు,తుంగ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో విజయవంతంగా జరిగిన కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సభ

**- ప్రపంచ పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజం%-%లెనినిజం%-%మావో ఆలోచన విధానమే మార్గం.- ఆర్. జనార్ధన్**



ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)ప్రపంచ పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానమే మార్గమని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.మంగళవారం ఆలేరు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాల మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ 1949లో కామ్రేడ్ మావో నాయకత్వంలో చైనాలో జరిగిన నూతన ప్రజాస్వామిక విప్లవం లక్షలాది త్యాగాల ఫలితమని,ఆయన పోరాట పంథా,మార్క్సిస్టు దృక్పథం చైనా ప్రజల భవిష్యత్‌ను మార్చివేసిందని కొనియాడారు.మావో స్ఫూర్తి నేడు భారతదేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను,మత విద్వేష రాజకీయాలను ఎదుర్కోవడంలో దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు.అలాగే తెలంగాణలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని,మహిళలకు వాగ్దానం చేసిన ₹2500,గ్యాస్ సబ్సిడీ అందకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,పీవోడబ్ల్యూతో జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత,ప్రజా సంఘాల నాయకులు చిరబోయిన లక్ష్మి,చిరబోయిన కొమురయ్య,మామిడాల బాలమల్లేష్,అయిల యాకయ్య,పంజాల మురళి,చింతకింది సత్యనారాయణ,గడ్డం మంకయ్య,కొంగరి సాయిశిరాం,చింతకింది సిద్దులు,వంగాల నర్సింహారెడ్డి,పాకాల నరేష్,బుషె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం నిర్వాకంతోనే రాష్ట్రంలో మెడికల్ కాలేజిల పరిస్థితి అగమ్య గోచారంగా తయారయింది

**- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 9 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం:బిక్కవోలు ఎంపీడీవో కార్యాలయంలో అనపర్తి శాసనసభ సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి తప్పిదం వల్ల రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ముందుకు వెళితే గొయ్యి వెనక్కి వెళితే నుయ్యి అనే చందంగా మెడికల్ కాలేజీ ల పరిస్థితి సృష్టించారని,రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం సాధ్యం కాదంటూ ఆనాడు అధికారులు చెప్పినా జగన్ పట్టించుకోలేదని,వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆర్భాటంగా 17 కళాశాలలకు శంకుస్థాపన చేసి ,2023 డిసెంబర్ నాటికి మెడికల్ కళాశాలలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని,మెడికల్ కళాశాలలు నిర్మించేందుకు ఏ శాఖ అప్పు ఇవ్వలేదన్నారు,చివరకు నాబార్డ్ నుంచి 3,400 కోట్లు లోన్ మంజూరు చేస్తే దానిలో ఎంత ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని,ఎన్నికలు అయిన తర్వాత కూటమి ప్రభుత్వం పాడేరు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రారంభించింది,10 మెడికల్ కళాశాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉండటం తో మెడికల్ కళాశాల ఏర్పాటుకు రూ.6 వేల కోట్లు సమీకరించడం సాధ్యం కాదని,చిలకలూరిపేట,అమలాపురం మెడికల్ కాలేజ్ ల పరిస్థితి ఏమిటని మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజకవర్గమైన పులివెందులలో మెడికల్ కాలేజీ పూర్తి చేశామన్నారు దాని పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.మెడికల్ కళాశాలను ఏ విధంగా అయినా పూర్తి చేయాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,మంగళగిరిలో ఎయిమ్స్ 17 నెలల్లో కూటమి ప్రభుత్వం పూర్తి చేశారని,అధికారంలో ఉండగా వైసిపి ఎందుకు మెడికల్ కళాశాలను పూర్తి చేయలేకపోయిందొ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్,ఎంపీపీ,ఎంపీటీసీలు,బిక్కవోలు, కొంకుదురు గ్రామాల ఎన్ డి ఏ నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ గ్రౌండ్ సంపులో ఆక్సిజన్ అందక ముగ్గురు మృతి..









మొదటిపేజీ తరువాయి..

**- ఒకరి పరిస్థితి విషమం.. భద్రాచలం తరలింపు**

చర్ల సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం) మండల పరిధిలోని గుంజుపల్లి గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ సంపు స్లాబ్ పనుల క్రమంలో ఆక్సిజన్ అందక ముగ్గురు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం. ఆంధ్ర కాకినాడకు చెందిన అనసూయ అప్పలరాజు ఆంధ్ర తణుకు చెందిన తాడిగడప ఇస్సాకు తాపీ మేస్త్రి లుగా పనిచేస్తున్నారు వీరికి కూలి పనులకు వెళ్లిన లింగాపురం పాడు గ్రామానికి చెందిన నీలం తులసీరామ్ 36. ముగ్గురు కలిసి మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ సంపు బావిలోకి వెళ్లి స్లాబ్ పని చేసేందుకు దిగారు సుమారు 10 అడుగుల లోతు. మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ సంపు చీకటిమయం గా ఉ ఒడడంతో ఆక్సిజన్ అందకపోవడంతో ఊపిరి అందక అరవడంతో కేకలు వినబడడంతో ఉంజపల్లి గ్రామానికి చెందిన కాకా మహేష్ 35. వారిని రక్షించే క్రమంలో ట్యాంకులోకి దిగాడు. లింగాపురం గ్రామానికి చెందిన తులసీరామ్ 36. బావిలో నుండి పైకి తీశాడు మరో ఇద్దరిని రక్షించే క్రమంలో ఊపిరాడక తులసిరాం అక్కడికక్కడే మృతి చెందాడు. అది తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని బావిలోకి దిగి తులసిరామ్ మృతదేహాన్ని. అతనితో పాటు కాకినాడ తణుకు చెందిన తాపీ మేస్త్రిలు అనసూరి అప్పలరాజు. తాడిగడప ఇస్సాకును సంపు నుండి బయటకు తీసుకువచ్చారు. గ్రామస్తులు108 సమాచారం ఇవ్వడంతో చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నీలం తులసీరామ్ మార్గం మధ్యలో మృతి చెందాడు. కొనవిపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆంధ్రకు చెందిన తాపీ మేస్త్రులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా తూరుబాక గ్రామ సమీపంలో సమీపంలో ఆంధ్ర తణుకు కు చెందిన తాడిగడప ఇస్సాకు మృతి చెందాడు. ఆంధ్ర కాకినాడకు చెందిన అనసూరి అప్పలరాజు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అతను పరిస్థితి విషమంగా ఉంది..ఉంజుపల్లి పల్లి గ్రామానికి చెందిన కాక మహేష్ మృతుడు కు భార్య తులసమ్మ. ముగ్గురు కుమారులు కాకా యోగేంద్ర బాబు ఉ దయ్ కుమార్ అఖిలేష్ ఉన్నారు. లింగాపురంపాడు గ్రామానికి చెందిన మృతుడు నీలం తులసీరామ్ కు భార్య నీలం గీత కూతురు మహాలక్ష్మి. జగదీష్. ఉన్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణాలు పాగడంతో మృతల కుటుంబాలు బోరున వినిపిస్తున్నాయి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మిషన్ భగీరథ తరపున ఎక్స్గ్రేషియా చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.. సిఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డిలు విచారణ చేసి కేసు నమోదు డాక్టర్ సాయి వర్ధన్ పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులు అప్పగించారు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు అరికట్టాలి

**- ప్రభుత్వ వైద్యరంగాన్ని కాపాడాలి ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి.**

**- మద్యం,మాదకద్రవ్యాలు,గంజాయి,డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి : బేజాడి కుమార్**



ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఆలేరు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన వైద్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.సీజనల్ వ్యాధులు,విషజ్వరాలు,డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం లేమితో దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ సమస్య రోజు రోజుకీ ముదురుతోందని,ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.యువత ఉపాధి అవకాశాలు లేక మద్యం,మాదకద్రవ్యాలు,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల బారిన పడుతున్నారని,ఇవి సమాజాన్ని కలుషితం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో మతం ముసుగులో ప్రజలపై నిర్బంధం కొనసాగిస్తోందని,ప్రగతిశీల శక్తులపై ఉక్కు పాదం మోపుతోందని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలపై,డ్రగ్స్ మరియు గంజాయి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా యువజన పోరాటాలు నిర్వహించాలని పివైఎల్ నిర్ణయించింది.ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్,జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ,జిల్లా నాయకులు ఎలగందుల సిద్దులు,వడ్లకొండ నాగరాజు,చెకిలం కుమారస్వామి,ఆకుల కృష్ణ,చెకిలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి ముక్తేశ్వరావు,గుబ్బల తులసీ కుమార్‌లకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి(పార్లమెంట్) పదవులు





**- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శుల(పార్లమెంట్) నియామకం**

**- అద్దంకి ముక్తేశ్వరావుకు రాజమండ్రి(సిటీ), గోపాలపురం బాధ్యతలు**

**- గుబ్బల తులసీ కుమార్‌కు అనపర్తి నియోజకవర్గ బాధ్యతలు**

**- పార్టీ బలపర్చే దిశగా కీలక బాధ్యతలు అప్పగించిన వైఎస్సార్‌సీపీ**

నిజం చెపుతాం న్యూస్ అనపర్తి సెప్టెంబర్09 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిఆదేశాల మేరకు అద్దంకి ముక్తేశ్వరావు, గుబ్బల తులసీ కుమార్‌లను రాష్ట్ర కార్యదర్శులుగా (పార్లమెంట్) నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పార్లమెంటరీ పరిధిలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలలో సమన్వయం చేస్తూ, రీజినల్ కో ఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులకు సహాయంగా వ్యవహరించాలని పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.పెదపూడి మండలానికి చెందిన అద్దంకి ముక్తేశ్వరావుకు రాజమండ్రి(సిటీ), గోపాలపురం నియోజకవర్గాల బాధ్యతలు కేటాయించగా,కాకినాడ జిల్లాకు చెందిన గుబ్బల తులసీ కుమార్‌కు అనపర్తి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వారిని అభినందిస్తూ, పార్టీ బలోపేతం దిశగా వీరు కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.వీరికి సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) (రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అనపర్తి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి), కొండేటి భీమేష్ (ఎంపీటీసీ సభ్యులు బీసీ సెల్ అధ్యక్షులు), నాగుమల్ల వీరభద్రరావు (రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు), గుత్తుల వెంకటరమణ (పెదపూడి మండలం కన్వీనర్), కోసూరి వాసు (సర్పంచుల సమైక్య అధ్యక్షులు), కర్రి శ్రీ వెంకటరెడ్డి (జే సి ఎస్ మండల కన్వీనర్), దేవా, పోతంశెట్టి మంగిరెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వైసీపీ ధర్నా



కాకినాడ, సెప్టెంబర్ 9 (నిజం ప్రతినిధి): రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా సమస్యలతో బాధపడుతున్నారని వాటిపై ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా కాకినాడలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో కార్యాలయం ఎదుట రోడ్లన్నీ నిర్మానుషమయ్యాయి. రాష్ట్రంలో రైతుల కోసం, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పంటల ధరలు, సేల్స్‌పై ప్రభావం పడి రైతులకు తగిన మద్దతు లభించక. పంటల ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడడం జరుగుతోందన్నారు. బియ్యం విషయంలో రైతులు సరైన ధర పొందలేకపోతున్నారని మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో పంటలకు అవసరమైన యూరియా ఎరువులు చాలా కొరతగా ఉన్నాయని తక్షణమే వాటిని రైతులకు అందించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. అనంతరం ధర్నా చేస్తున్న వారి దగ్గరికి కాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లిబాబు వెల్లి వినతిపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాసరావు, జమ్మలమడుగు నాగమణి, అల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలు వారు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైంది

**- బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



హైదరాబాద్,సెప్టెంబర్09,2025 మంగళవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల పత్రిక ప్రకటనలో... బీసీల రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలనుకోవడం విఫలయత్నమని గతంలో అనేకమంది రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసి చేతులు కాల్చుకున్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఒక రాజకీయ పార్టీని మైంటైన్ చేయడం దుస్సాధ్యమని చరిత్ర చెపుతున్న సత్యమని ముందుగా బీసీ కులాలు ఐక్యం చేయకుండా పొట్టు మీద ఇల్లు అలికినట్టు హడావుడిగా పార్టీ ఏర్పాటు చేస్తే అది నిలబడకపోతే అగ్రవర్ణాల ముందు నవ్వుల పాలు కావాల్సి వస్తుందని ముందు బీసీ కులాల ఐక్య జేఏసీ ఏర్పాటు చేసి బీసీల ఓటు బీసీలకు వేసుకునే విధంగా ముందు బీసీ కులాలను చైతన్యపరిచి ముందుకు సాగాలని ఆయన సూచించారు ఇప్పుడు బీసీ పార్టీ పెడతామని ప్రకటించిన వారందరూ ఏదో ఒక రాజకీయ పార్టీ అండ చూసుకొని ఎమ్మెల్సీలుగా రాజ్యసభలుగా ఎంపికయ్యారే తప్ప బీసీ కులాల వల్ల ఎవరు కూడా పదవులు పొందలేదని అక్షర సత్యమని, ముందు వారు వివిధ పార్టీల నుంచి పొందిన పదవులకు రాజీనామా చేసి, ఆ తరువాత బీసీలను నమ్ముకుని ప్రజాక్షేత్రంలో గెలుపొందితే వారిని మాత్రమే ప్రజలు నమ్ముతారని ఆ దమ్ము ధైర్యం ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు కేవలం ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పడం వారు చప్పట్లు కొడితే పొంగిపోయి రాజకీయ పార్టీ పెడతామని ప్రకటించడం హాస్యాస్పదని, ఇలాంటి చౌకబారు ఆలోచన చేయడం తగదని దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న అనేక జాతీయ పార్టీలే ఇవాళ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంచున ఉన్నారని దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన పార్టీ మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వశక్తులు ఉండిన పార్టీలు కూడా ఉంటాయో ఉండవో అర్థంకాని అయోమయ పరిస్థితి ఇవ్వాల రాష్ట్రంలో దేశంలో నెలకొని ఉన్నదని ఇవన్నీ మర్చిపోయి కొత్తగా బీసీల పార్టీ పెట్టాలనుకోవడం ఆత్మహత్యా సదృశ్యం అని నిజంగా బీసీ ఉద్యమాల పట్ల వారికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ ఉద్యమకారులను ఐక్య పరచాలని ఆయన కోరారు బీసీలతో పాటు అట్టడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని ఒకఐక్య కార్యాచరణతో ముందుకు సాగి నిర్దిష్ట ప్రణాళికతో ముందుగా మైదోవ వచనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలన చేసి అత్యంత పకడ్బందీ తో చేయాల్సిన దానిని ఆశామాషిగా తీసుకోవడం విజ్ఞుల లక్షణం కాదని ఆయన హితవు పలికారు

# మావో విధానమే ప్రపంచానికి దిక్సూచి న్యూ డెమోక్రసీ

గార్ల, సెప్టెంబర్ 9, నిజం న్యూస్:– అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్లతో పేకిలించాలంటే మావో ఆలోచన విధానమే పరిష్కారమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబా జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.కేంద్ర రాష్ట్ర పాలకులు వారను సరించే ప్రజా వ్యతిరేక విధానాలు మావో ఆలోచన అనే అంశంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సక్రు అధ్యక్షతన గార్ల అంబేద్కర్ భవనల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. అనంతరం గార్లపురం వీధుల్లో ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమంలో ఐలయ్య మాట్లాడుతూ అర్థ వలస అర్థ భూస్వామ్య%శీ% అనే దేశమైనా చైనాలో కామ్రేడ్ మావో నాయకత్వాన జపాన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని తెలిపారు. 78 సంవత్సరాల భారతం లో సమస్యలే మాత్రం పరిష్కారం కాలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని రైతులకు కనీసం యూరియా ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జడ సత్యనారాయణ మట్టపల్లి వీరభద్రం గౌని భద్రయ్య గణేష్ మాన్య శంకర్ వాంకుడోత్ సక్రుగౌని మల్లేష్ ఐలమ్మ కుసిని బాబురావు గోస్ బజారు పాక వీరన్న లక్ష్మీ రాధా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

